

9లో...

**శ్రీ సంగమేశ్వర ఆలయంలో కలెక్టర్, పోలీస్ కమిషనర్ ప్రత్యేక పూజలు**


# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

# వార్త

ఆదివారం 19, ఫిబ్రవరి 2023 16 పేజీలు




# ఆలయాలకు పోటెత్తిన భక్తులు

- శివుడి దర్శనానికి కదిలొచ్చిన లక్షలాది మంది భక్తజనం
- శివనామస్మరణతో మార్మోగుతున్న ఆలయాలు
- భక్తిశ్రద్ధలతో మహాశివరాత్రి పర్వదిన వేడుకలు

వివరాలు లోపలి పేజీల్లో...

ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా మహా శివరాత్రి వేళ ఆలయాలకు భక్తులు పోటెత్తారు. ఓం నం:శివాయ నామస్మరణతో దేవాలయాలు మారుమోగాయి. ఆలయ పాలక మండలి సభ్యులు, అధికారులు దేవస్థానాలను సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. భక్తులు వేకువజాము నుండే పరమేశ్వరుని సన్నిధికి చేరుకుని ప్రత్యేక పూజలు చేశారు. పార్వతీ పరమేశ్వరులను కొలిస్తే ముక్తి లభిస్తుందనే నమ్మకంతో మహాశివరాత్రి ప్రత్యేక పూజలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అంతే కాకుండా ఉపవాస దీక్షలు చేశారు. లింగార్చనలు, మహన్యాసపూర్వక రుద్రాభిషేక పూజలు, శివజాగరణతో భక్తిభావం ఉట్టిపడేలా శైవక్షేత్రాలు దర్శనమిస్తున్నాయి.



## ఆత్మలింగేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా శివరాత్రి వేడుకలు

- భారీగా తరలివచ్చిన భక్తజనం
- స్వామివారిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ దంపతులు
- ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు



16లో..

## ఉపాధిహామీ పథకంలో కొత్త నిబంధన

ఈ ఏడాది కేంద్ర ప్రభుత్వం ఉపాధి పథకం అమలుకు కొత్త నిబంధనలు ప్రవేశపెట్టింది. కూలీల జాబ్‌కార్డులను బ్యాంకు ఖాతాలకు అనుసంధానం చేస్తేనే కూలీల ఖాతాల్లో వేతనాలు జమ చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. లేని పక్షంలో కూలీలు పనులు చేసి కూడా ఉపయోగం ఉండదు. ఇంతకు ముందు ఆధార్ కార్డుల ప్రకారం కూలీల వేతనాలు చెల్లించే వారు. ఫిబ్రవరి 1 నుండి జాబ్‌కార్డులు బ్యాంకు కార్డులకు అనుసంధానం తప్పనిసరి చేశారు. సంబం ధిత ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పూర్తి స్థాయిలో ఈ ప్రక్రియ ను పూర్తిగావించి ఉపాధి పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకున్నారు.

– ఖమ్మం, ప్రభాతవార్త

2లో..



- దరఖాస్తులు చేసుకున్న వారికి జాబ్‌కార్డులు
- పనులను పర్యవేక్షిస్తున్న అధికారులు
- గ్రామాల్లో కొనసాగుతున్న ఉపాధి పనులు

# ఉపాధిహామీ పథకంలో కొత్త నిబంధన

(మొదటి పేజీ తరువాయి..)

గ్రామాల్లో కూలీలకు పనులు కల్పించే నిమిత్తం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు కొనసాగుతున్నాయి. గత 10 రోజులుగా పనులు వేగవంతమయ్యాయి. జనవరిలోనే ఈజీఎస్ అధికారులు పనులను గుర్తించి ప్రతిపాదనలు జిల్లా స్థాయి అధికారులకు పంపారు. పనులు మంజూరు కావడంతో ప్రారంభించారు. ప్రతి సంవత్సరం వేసవి కాలం ప్రారంభమయ్యే ముందు పనులు ప్రారంభిస్తారు. వర్షాకాలం మొదలవగానే పనులు నిలిపివేస్తారు. సంవత్సరంలో 100 రోజులు పనులను కూలీలకు కల్పిస్తారు. వేసవిలో పనులు దొరకక గ్రామాల్లో కూలీలు ఖాళీగా ఉంటారు. తీవ్ర ఎండలకు బయటి పనులకు వెళ్లాలంటే ఇబ్బందిగా ఉంటుంది. ఈ క్రమంలో ఉదయం వేళల్లోనే కూలీలు ఉపాధి పనులకు వెళ్లి ఎండ తీవ్రం కాక ముందే పనులు పూర్తిగావించుకుని ఇళ్లకు చేరుతారు. గ్రామాల్లో పనులు దొరకక కూలీలు వలసలు పోతుంటే వలసల నివారణలో భాగంగా పనులు కల్పించేందుకు గాను 2005, ఆగస్టు 25న అప్పటి కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టింది. గత రెండు దశాబ్దాలుగా పథకాన్ని కొనసాగిస్తుండడంతో దేశవ్యాప్తంగా లక్షలాది మంది కూలీలకు ఉపాధి కలుగుతుంది. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారితో ధనిక, బీద అనే తారతమ్యం లేకుండా జాబ్ కార్డులు మంజూరు చేసి పనులు కల్పిస్తున్నారు. ఉపాధి పనులు చేయాలనే ఆసక్తి ఉన్న వారికి ధరఖాస్తు చేసుకున్న వారం, పది రోజుల్లో జాబ్‌కార్డులు మంజూరు చేస్తున్నారు. జాబ్‌కార్డులు కలిగిన ప్రతి ఒక్కరికీ 100 రోజులు పనులు కల్పిస్తూ రోజుకు రూ. 247 చెల్లిస్తున్నారు. కూలీలు రోజు చేసిన పనిని లెక్కించి అధికారులు వేతనాలు చెల్లిస్తున్నారు. ఇదిలా ఉండగా ఈ ఏడాది కేంద్ర ప్రభుత్వం ఉపాధి పథకం అమలుకు కొత్త నిబంధనలు ప్రవేశపెట్టింది. కూలీల జాబ్‌కార్డులను బ్యాంకు ఖాతాలకు అనుసంధానం చేస్తేనే కూలీల ఖాతాల్లో వేతనాలు జమ చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. లేని పక్షంలో కూలీలు పనులు చేసి కూడా ఉపయోగం ఉండదు. ఇంతకు ముందు ఆధార్ కార్డుల ప్రకారం కూలీల వేతనాలు చెల్లించే వారు. ఫిబ్రవరి 1 నుండి జాబ్‌కార్డులు బ్యాంకు కార్డులకు అనుసంధానం తప్పనిసరి చేశారు. సంబంధిత ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పూర్తి స్థాయిలో ఈ ప్రక్రియను పూర్తిగావించి ఉపాధి పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకున్నారు. ఈ ఏడాది పనులు, వేతనాల చెల్లింపులో కొత్త నిబంధనలు అమలు చేస్తుండడంతో కొందరు కూలీలు ఇబ్బందులు పడుతున్నారు. అయినప్పటికీ అధికారులు వారికి అవగాహన కల్పిస్తూ పారదర్శకంగా జరిగేలా కొత్త నిబంధనలు అమలు చేస్తున్నారు. కొందరు కూలీలకు రెండు, మూడు బ్యాంకు ఖ్యాతాలు ఉన్నాయి. వారి విషయంలో కూడా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని జాబ్‌కార్డులను బ్యాంకు ఖాతాలకు అనుస ంధానం చేసి కూలీలకు నష్టం జరగకుండా చూస్తున్నారు. లేని పక్షంలో పనులు చేసినా వేతనం చెల్లించే అవకాశం ఉండదు. అంతే కాకుండా ఈసారి ఫీల్డ్ అసిస్టెంట్లు కూడా ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తొలగించిన ఫీల్డ్ అసిస్టెంట్లను ఈ ఏడాది విధుల్లోకి తీసుకోవడంతో నిత్యం వారు ఉపాధి పనులను పరిశీలిస్తున్నారు. కూలీల హాజరు శాతం, పనుల పూర్తి తదితర వివరాలను నమోదు చేసి వెంటనే అధికారులకు నివేదికలు పంపుతున్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లతో పాటు పంచాయితీ కార్యదర్శులు కూడా పనులను పర్యవేక్షిస్తున్నారు. వారానికొకసారి పంచాయితీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బందితో అధికారులు మండల స్థాయిల్లో సమావేశాలు నిర్వహించి పనుల ప్రగతిని అడిగి తెలుసుకుంటున్నారు. దీంతో గ్రామాల్లో పనులు వేగవంతమయ్యాయి. ఇకపోతే పెరిగిన నిత్యావసర వస్తువులు, కూరగాయల ధరలకనుగుణంగా ఉపాధి కూలీల వేతనాలు రూ. 600లకు పెంచాలని ఒకవైపు పలు రాజకీయ పక్షాలు, మరో వైపు వ్యవసాయ కార్మిక, రైతు సంఘాల నాయకులు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపట్టారు. ఈ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి కూలీల వేతనాలను రూ. 600లకు పెంచాలని ఆయా సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ గ్రామాల్లో కూలీలు వలసలు పోకుండా ఉపాధి పనులు కూలీలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి.

## ఎల్కతుర్తి మండలంలో ఘనంగా శివారాత్రి ఉత్సవాలు ఏర్పాట్లు



**ఎల్కతుర్తి ప్రభాతవార్త ఫిభ్రవరి 18:**
మండల కేంద్రంలోని సూరారం, బావుపేట, వల్బాపూర్, దామెర గ్రామంల్లోని శివాలయాల్లో మహాశివరాత్రి సంధర్భంగా ఆలయాల్లో ఉత్సవాల ఏర్పాట్లు ఘనంగా నిర్వహించారు. శివ పార్వతుల కళ్యాణ వేడుకలకు గ్రామాల్లోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకుని తమ భక్తిని చాటుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగ కుండా ఆలయ కమిటి సభ్యులు అదికారులు సకల ఏర్పాట్లు చేసి భక్తులకు శివపార్వతులు ప్రసాదం అందజేశారు. సూరారం గ్రామ శివారులోని సింగరాయ విశ్వేశ్వర స్వామి ఆలయంలో అత్యంత వైభవంగా శివ కళ్యాణం ఆలయ చైర్మన్ బచ్చు రాజేశ్వర్ రావు ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బావుపేట రామలింగేశ్వర ఆలయంలో ఆలయ కమిటి అధ్యక్షులు బూర్గుల రామారావు, ఎంపిటిసి ఇంద్రసేనా రెడ్డి సర్పంచ్ దాత రాములు పాల్గొని స్వామి వారి ఆశిస్సులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి తంగెడ నగేశ్, సర్పంచ్ సాంమూర్తి గౌడ్, తంగెడ మహెందర్, పిట్ట మహెందర్, గుండేటి సతీష్, బాషబోయిన కొంరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం ప్రాణపాయంలో సంజీవని

**రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన సిఐ**

ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:
గ్రేటర్ వరంగల్ మహానగరం దేశాయిపేట్‌లోని సెంటినరీ బాప్టిస్టు చర్చి చాపెల్ హాల్ నందు నిస్వార్థ సోషల్ ఆర్గనైజేషన్ వారి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇంతేజార్గంజ్ సిఐడి మల్లేష్ యాదవ్ విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషి శరీరంలో రక్తము అనే జీవ ద్రవ పదార్థం ప్రవహించక పోతే జీవితం లేదని మనిషికి ఊపిరి ఎంత అవసరమో రక్తము కూడా అంతే ముఖ్యం, మనిసి ప్రాణాలతో దిన చర్య సక్రమంగా జరగాలంటే రక్త ప్రసరణ ఎంతో అవసరమౌతుందని ముఖ్యంగా రక్తం వెళ కట్టలేనిది ప్రాణాపాయంలో అది సంజీవని అని అన్నారు. అలాగే ప్రమాదాలు జరిగినప్పుడు, శస్త్రచికిత్సలు, స్త్రీల ప్రసవ సమయంలో, శరీరం కాలిన గాయాలప్పుడు, కొన్ని దీర్ఘ రోగాలు పిల్లల థలసేమియా, లుకేమియా, హెమోఫ్లిజియ, సికిల్ ఎల్, ఎనీమియ, మూత్ర పిండాల డయాలిసిస్ వంటి సమయాలలో మీరు దానం



చేసే ఈ రక్తందాని ఉపపదార్తాలు అవసరమవుతాయని. దానాలన్నిటిలో రక్తదానం కూడా గొప్పది. రక్తం అనే జీవ పదార్థం ఎటువంటి కర్మాగారాలలో తయారు చేయలేనిది అని మసుషులు స్వచ్ఛందంగా వారి శరీరం నుంచి రక్తదానంగా చేయాల్సి ఉంటుందని తెలియజేశారు. అలాగే మై ఛాయిస్ ఫౌండేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ జెఎ.క్రాంతి మాట్లాడుతూ ఒక మనిషి చేసిన రక్తదానం వల్ల నలుగురు రోగుల ప్రాణాలను కాపాడవచ్చు అని ఆరోగ్య వంతుడైన మనిషి శరీరంలో 5 లేక ఆరు లీటర్ల రక్తం ఉంటుంది. అని వివరిస్తూ అందులోంచి 350 మిల్లీ లీటర్ల రక్తం సంంవత్సరంలో మూడు, లేక నాలుగు నెలలకోసారి డొనేట్ చేయువచ్చున్నారు. దీని వల్ల ఎటువంటి ఆరోగ్య సమస్యలు ఏర్పడవని రక్తంలో ఎర్ర రక్త కణాల కీలక పాత్ర పోషిస్తాయని శరీరంలో ఎర్ర రక్తకణాల జీవిత కాలం నూట ఇరవై రోజులు అని రక్తం దానం చేసినా చేయకపోయినా అవి నశిస్తాయి కానుక రక్తదానం చేసినట్లయితే కొత్త రక్తకణాలు తయారై మనిషి ఆరోగ్యంగా ఉంటాడని సూచించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి నిర్వాహకులు మొహంతి ఆశిష్ మాట్లాడుతూ రక్తాని దానం చేయడం అంటే ఇతరుల ప్రాణాలను కాపాడ డమంటే మానవాళికి సేవ చేయడమేనని ఈ రక్తదాన శిబిరంలో సుమారు 50 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యావేత్తలు జె.ఆర్.విజయ్ కుమార్, బొట్ల జస్టిసన్ గిన్నారం దయాకర్, మేకల సుధాకర్, జన్ను మదుకర్, ఆర్గనైజేషన్ సభ్యులు, మేకల చంటి మేకల భగత్, కేశపాక అశ్వన్, జన్ను నిహాల్, చింటు పాల్గొన్నారు.

## పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఈటెల



**కమలాపూర్ ప్రభాతవార్త ఫిభ్రవరి 18:**
మహాశివరాత్రి పర్వదినం సంధర్భంగా హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ మండలంలోని పలు శివాలయాల్లో జరిగిన ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని కమలాపూర్, మాదన్న పేట, గునిపర్తి, అంబాల గ్రామాల్లోని శివరాత్రి సంధర్భంగా ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో మండల బిజెపి అధ్యక్షుడు కట్కూరి అశోక్ రెడ్డి, నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతం రెడ్డి, కో కన్వీనర్ మాట్ల రమేశ్, హన్మకొండ జిల్లా అదికార ప్రతినిధి తుమ్మ శోభన్ బాబు, సింగిల్ విండో డైరెక్టర్ పల్లె వెంకట్ రెడ్డి, గునిపర్తి ఎంపిటిసి ఉమా రాజేందర్, హన్మకొండ జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యాక్షులు బండి కోటేశ్వర్, మండల ధలిత మోర్చా అధ్యక్షులు ఇనుగాల రత్నాకర్, కొలిపాక తిరుపతి, మౌటం రవికుమార్, మౌటం బాబు, ఎండి రాజ్‌మహ్మద్, మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆ మహాదేవుని ఆశిస్సులతో అందరూ బాగుండాలి



**వరంగల్ ప్రభాతవార్త ఫిభ్రవరి 18:**
మహాశివరాత్రి సంధర్బంగా ఆ మహాదేవున్ని భక్తి శ్రద్దలతో కొలిచే ప్రజలకు ఆ మహాదేవుని ఆశిస్సులతో అందరూ బాగుండాలని వరంగల్ తూర్పు బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు అన్నారు. శివరాత్రి పండగ పురష్కరించుకుని నగరంలోని స్టేషన్‌రోడ్డులో గల కాశీ విశ్వేశ్వర ఆలయంలో యువ నేతాజీ ఫౌండేషన్ ఆద్వర్యంలో భక్తులకు పండ్లు ప్రసాదం వితరణ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా కుసుమ సతీష్ బాబు సతీ సమేతంగా పాల్గొన్నారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ యువ నేతాజీ ఫౌండేషన్ సభ్యులు పండగ సంధర్బంగా భక్తులకు ప్రసాదం వితరణ చేయడం అభినందించ విషయమని వారి సేవా కార్యక్రమాలు మరింత ముందుకు సాగాలని ఆక్షాంక్షించారు. మహాశివ రాత్రి పండగ సంధర్బంగా నగర ప్రజలు సు:ఖ సంతోషాలతో తుల తూగాలని ఈ కార్యక్రంమం నిర్వహించిన యువ నేతాజీ ఫౌండేషన్ సభ్యులకు నగరం ప్రజలకు మహాశివ రాత్రి పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పుప్పాల శ్రీనివాస్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 38వ డివిజన్ కిసాన్ మోర్చా అధ్యక్షునిగా ఇనుముల రాజు

**వరంగల్ ప్రభాతవార్త ఫిభ్రవరి 18:**
ఖిలా వరంగల్ లోని 38వ డివిజన్ కిసాన్ మోర్చా అధ్యక్షునిగా ఇనుముల రాజును నియమిస్తూ డివిజన్ అధ్యక్షులు ఎల్లబోయిన చంద్రమోహన్ అద్వర్యంలో నియిమక పత్రాన్ని అందజేశారు. ఈ సంధర ్బంగా వారు మాట్లాడుతూ బిజెపి పార్టీలో నిబద్దతతో పని చేసుకుంటూ పోతో గౌరవం దక్కుతుందని రైతుల సమస్యల పట్ల చేసిన కృషిని గుర్తించి జిల్లా పార్టీ తనకు సముచిత గౌరవాన్ని ఇచ్చిందని అన్నారు. జిల్లా రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు నడుచుకుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తనపై ఉంచిన నమ్మకాన్ని నిబెట్టుకుంటానని అన్నారు. ఈ అవకా శాన్ని కల్పించిన జిల్లా రాష్ట్ర నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు.

# విచక్షణ కోల్పోయిన ప్రిన్సిపాల్

**- విద్యార్థినీలపై బెత్తంతో దాష్టీకం**
**-సమస్యలపై ప్రశ్నించినందుకు కొట్టారంటున్న విద్యార్థినీలు**
**-చదువులో వెనుకబడ్డారని మందలించానంటున్న ప్రిన్సిపాల్**
**మధిర మహాత్మాజ్యోతిభాపూలే బాలికల వసతిగృహంలో సంఘటన**





***మధిర, ఫిబ్రవరి18 ప్రభాతవార్త***

తానొక బాధ్యతాయుతమైన విధులను నిర్వహిస్తున్నానన్న ఆలోచనను మరిచి విచక్షణను కోల్పోయిన ఓ ప్రిన్సిపాల్ పదోవతరగతి విద్యార్థినీల పట్ల దాష్టీకాన్ని ప్రదర్శించింది. మహాశివరాత్రి పర్వదినం శనివారం నాడు వెలుగుచూసిన ఈసంఘటన మధిర పట్టణంలోని మహాత్మాజ్యోతిభాపూలే బాలికల వసతిగృహంలో చోటుచేసుకుంది. ఇందుకు సంబందించి విద్యార్థినీలు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఈగురుకుల పాఠశాల,వసతిగృహంలో పదోవతరగతి చదువుతున్న విద్యార్థినీలు శనివారం ఉదయం టిఫిన్‌లు అయిన తరువాత తమగదుల్లో ఉన్న పుస్తకాలను తీసుకుని చదువుకునేందుకు సిద్ధమౌతున్న సమయంలో ప్రిన్సిపాల్‌గా ఉన్న నజీమా విద్యార్థులనందరిని గదిలో కూర్చోమని చెప్పింది. పైఅంతస్తునుండి గ్రౌండ్‌ఫ్లోర్‌కు వెళ్ళిన ఆమె పొడవాటి రెండు బెత్తంకర్రలను తీసుకుని వచ్చి పలువురు పిల్లలను కొట్టింది. వీరిలో రమ్య,కీర్తన,ప్రవళిక, హిమబిందు అనే విద్యార్థినీలకు చేతులు కాళ్ళపై వాతలుపడి కమిలిపోయినాయి. మరికొందరికి కూడా ఈదెబ్బలు ఉన్నాయి. ఈవిషయమై విద్యార్థినీలు ఏడవడం, విషయం బయటకు పొక్కడంతో వసతిగృహంకు ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాలకు చెందిన జిల్లా నాయకులు మడుపల్లిలక్ష్మణ్,,మీడియా వెళ్ళి పరిస్థితిపై ఆరా తీసింది. వీరిని చూసిన విద్యార్థులు హాస్టల్‌లో జరుగుతున్న విషయాలు, తాము ఎదుర్కొంటున్న సమస్యలను ఏకరువుపెట్టారు. నాణ్యతలేని భోజనం, వంటలు పెడుతున్నారని, మెనూ అనేది పాటించడం లేదని, ఉడికీఉడకని అన్నం,నీళ్ళచారు, కూరలను తింటున్నామని, తామే అన్నిపనులు చేసుకోవాల్సి వస్తున్నదని, పారిశుద్ధ్యం సరిగాలేదన్నారు. పేరుకే గురుకుల పాఠశాల అని ఇక్కడ విద్యాభోదనతో పాటు ఏవసతులు సరిగాలేవని వాపోయారు. ఈవిషయాలను తాము తల్లితండ్రులకు చెపుతున్నామని, ఆగ్రహానికి గురైన ప్రిన్సిపాల్ తమపట్ల అనుచితంగా వ్యవహరిస్తున్నదన్నారు. శనివారం నాడు తాము ఇదే సమస్యలపై ప్రశ్నించినందుకు తమపై ప్రిన్సిపాల్ విచక్షణారహితంగా రెండుకర్రలతో కొట్టిందని కన్నీటిపర్యం తమయ్యారు. తాము చదువులో వెనుకబడి ఉన్నామని, అందుకే కొట్టానని ప్రిన్సిపాల్ చెపుతున్నారని, ఇదంతా నిజంకాదని వారు తెలపడం గమనార్హం.

**కొట్టిన విషయం యదార్థమే-ప్రిన్సిపాల్ :**

చదువులో వెనుకబడి ఉన్నారన్న విషయంలో విద్యార్థినీలను కొట్టినట్లు ప్రిన్సిపాల్ నజీమా తెలిపారు. పదోవతరగతి పరీక్షలు దగ్గరపడు తున్న నేపథ్యంలో తాను చొరవతీసుకుని వారిలో మార్పుతీసుకువచ్చేందుకు యత్నించానన్నారు. వసతిగృహంలో నెలకొన్న సమస్యలున్నాయని, ఇదే క్రమంలో ఉపాధ్యాయుల మధ్యసమన్వయం లేకపోవడం వలన ఆప్రభావం విద్యార్థులపై పడుతోందని తెలిపారు.

**సమస్యలు పరిష్కరించి చర్యలు తీసుకోవాలి : కొండపల్లి**

గురుకుల వసతిగృహంలో జరిగిన సంఘటనను తెలుసుకున్న బిజెపి కిసాన్‌మోర్చారాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లిశ్రీధర్‌రెడ్డి వసతిగృహాన్ని సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. జిల్లా జాయింట్‌కలెక్టర్ మధుసూదర్‌రావుకు ఫోన్‌లో విషయాన్ని వివరించి విద్యార్థినీలతో మాట్లాడించారు. వసతిగృహంలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, విద్యార్థినీలను కొట్టిన సంఘటనపై విచారణచేసి చర్యలు తీసుకోవాలని ఆయన జెసిని కోరారు. అలాగే విద్యార్థి సంఘాల నాయకులు మడుపల్లిలక్ష్మణ్, ఉజ్వల్,సుధాకర్,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు వడ్రానపుమధు తదితరులు కూడా ఈవిషయమై విచారణ చేపట్టాలని డిమాండ్‌చేసారు.

# స్నేహపూర్వక వాతావరణంలో పోటీపడాలి

**రామలింగేశ్వరస్వామి ఆలయంలో భట్టి దంపతులు పూజ**
**నేరడలో ఆటల ప్రాంగణానికి హామీ...**

***చింతకాని, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త***





మండలంలోని నేరడ గ్రామంలో నేతాజి యువజన సంఘం ఆధ్వర్యంలో మహాశివరాత్రి జాతర సందర్భంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల స్థాయి కబడ్డీ పోటీలను స్థానిక ఎమ్మెల్యే శాసన సభ నేత మల్లు భట్టి విక్రమార్క శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.... గ్రామంలో గత 42సంవత్సరాల నుంచి నేతాజి యువజన సంఘం క్రీడలు నిర్వహించడం చాలా అరుదుగా భావించాలని ఆయన అన్నారు. కొన్ని గ్రామాలలో 1,2 సంవత్సరాలు పెట్టిన తర్వాత ఆటలను వదిలేస్తూ ఉంటారు. కానీ ఈ గ్రామంలో సంఘం వారు ప్రతి సంవత్సరం నిర్వహించడం ఎంతో హర్షించదగిన విషయమన్నారు. పార్టీలు, రాజకీయాలకు అతీతంగా అందరిని కలుపుకంటూ కార్యక్రమాన్ని ఎంతో గొప్పగా విజయవంతంగా చేస్తున్నారంటే అభినందనీయమన్నారు. ఆటలు నిర్వహించేందుకు సరైన స్థలం లేక ప్రతి సంవత్సరం అనేక ఇబ్బందులు పడుతున్నామని యువజన సంఘం నాయకుల దృష్టికి తీసుకురావడం జరిగిందని ఆయన అన్నారు. ఈ నియోజకవర్గానికి స్థానిక ఎమ్మెల్యేగా నా ద్వారా ప్రభుత్వంతో మాట్లాడి దానికి అవసరమైన ఆటల ప్రాంగణాన్ని సమకూర్చే బాధ్యత తీసుకుంటూ 2024లో నూతనంగా ఆటస్థలం ఏర్పాటు చేసుకొని ఘనంగా నిర్వహించుకోవాలని హామీ ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేతాజి యువజన సంఘం వ్యవస్థాపకులు దూసరి శ్రీరాములు, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క, డీసీసీ అధ్యక్షులు పువ్వాల్ల దుర్గాప్రసాద్, జిల్లా కాంగ్రెష్ సీనియర్ నాయకులు పులిపాటి వెంకయ్య, దూసరి నేతాజి, సర్పంచ్ గొర్రెముచ్చు ఈశ్వరమ్మ, ఉప సర్పంచ్ దూసరి గోపాలరావు, పెరిక ప్రభాకర్, షేక్ దస్తగిరి, మట్ట రవి, గోగుల ఆది, కాట్రాల మహేష్, బండి వెంకటేశ్వర్లు, బండి విజయ తదితరులు పాల్గొన్నారు.

## ఆటోమెటిక్ స్టాటర్లు తొలగిస్తున్న విద్యుత్ అధికారులు

***బోనకల్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :***

రైతులు వ్యవసాయ మోటార్లకు అమర్చిన ఆటోమెటిక్ స్టార్టర్లను ముందస్తు సమాచారం లేకుండా విద్యుత్ సిబ్బంది స్టార్టర్లు కట్ చేసి తీసుకువెలుతున్నారు. బ్రాహ్మణపల్లి గ్రామంలో రైతులు శుక్ర,శనివారాల్లో గ్రామ శివారులోని వ్యవసాయ బావులు, బోర్ల వద్దకు వెళ్ళేసరికి అప్పటికే విద్యుత్ సిబ్బంది కొన్ని స్టార్టర్లను కట్ చేసి తీసుకువెళ్ళారు. మళ్ళీ శనివారం స్టార్టర్లు కట్ చేసి తీసుకువెలుతున్న సమయంలో గ్రామ రైతులు అధికారులను అడ్డుకున్నారు. ఆటోమెటిక్ స్టార్టర్లను తొలగించడం ఏంటని పెద్దఎత్తున అధికారులను నిలదీశారు. 24గంటలు ఉచిత విద్యుత్ అందిస్తామని చెప్పి కనీసం రోజుకి 10గంటలకు కూడా విద్యుత్ రావడం లేదని వాపోయారు. రైతులని ఇబ్బంది పెట్టవద్దని విద్యుత్ సిబ్బందికి విన్నవించినా వినకపోవడంతో విద్యుత్ అదికారులను తీసుకెళ్ళి తమ గ్రామపంచాయితీలో నిర్బందించినట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్కో రైతు కనీసం 10 నుంచి 20 ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేశారని 2 నుంచి 4,5 మోటార్లు ద్వారా నీళ్ళు పెట్టాలంటే ఏ సమయానికి కరెంటు ఇచ్చేది తెలియని పరిస్థితుల్లో మోటార్లకు ఆటోమెటిక్ స్టాటర్లు అమర్చుకొని నీళ్ళు సరిపడగానే వాటిని ఆప్ చేసుకుంటున్నట్లు తెలిపారు. శ/క్రవారం 15స్టార్టర్లను, శనివారం మరో 30స్టార్టర్లను విద్యుత్ సిబ్బంది తొలగించారని రైతు సంఘం నాయకులు పారుపల్లి నర్సింహారావు తెలిపారు. అధికారులు ఆటోమెటిక్ స్టార్టర్లను తొలగించడం ఆపకపోతే, విద్యుత్ స్తంబాలతో పాటు ట్రాన్స్ ఫార్మర్లను కూడా పూర్తిగా తీసివేయాలన్నారు. 24గంటలు ఉచిత విద్యుత్ అని చెప్పి ఆటోమెటిక్ స్టాటర్లు తొలగించడం ప్రభుత్వ వైఫ్యమే సీపీఎం మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు అన్నారు. నాయకులు గొప్పలు చెప్పడమే తప్ప క్షేత్రస్థాయిలో 24 గంటలు ద్యుత్ అందించిన దాఖలాలు ఇప్పటివరకు ఎక్కడా లేవన్నారు.




## నిరుద్యోగ యువకులు స్వయం ఉపాధిపై దృష్టి సారించాలి

***చింతకాని, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :***



నిరుద్యోగ యువకులు ఉపాధిపై దృష్టి సారించి వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై పోదీల వెంకన్న శనివారం తెలిపారు. మండల పరిధిలోని బస్వాపురం గ్రామానికి చెందిన కుక్కల నాగరాజుకు సంబందించి ఆర్ఎస్ చికెన్ సెంటర్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకన్న మాట్లాడుతూ.... యువత కుటుంబ ఆర్థిక అభివృద్ధితో పాటు సమాజంలో గౌరవప్రదమైన జీవితాన్ని కొనసాగించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మార్గం శ్రీనివాసరావు, రాసాల మోహన్‌రావు, కన్నెబోయిన గోపి, సోమ నాగేశ్వరరావు, మార్గం తిరుమలరావు, షాహిద్ షాజహాన్, కొరివి వీరయ్య, బొడ్డు కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో పూజారి మృతి

***తల్లాడ, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త***



మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన పూజారి అమదీపురం వెంకటేశ్వర్లు గుండెపోటుతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న సర్పంచ్ మారెళ్ళ మమత శనివారం ఆయన పార్థీవదేహాన్ని సందర్శించి, పూలమాలలతో నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపం వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో మాజీ ఎంపిటిసి తాళ్ళ జోసెఫ్, నాయకులు మారెళ్ళ మల్లిఖార్జునరావు, పొన్నం కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

## స్నానాల లక్ష్మీపురం జాతరలో అపశృతి

***వైరా, ఫిబ్రవరి18,ప్రభాతవార్త:***

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా వైరా మండలంలోని స్నానాల లక్ష్మీపురం గ్రామంలో నిర్వహిస్తున్న జాతరలో అపశృతి నెలకొంది. ఈ జాతరలో గుండెపోటుతో తల్లాడ మండలం అన్నారగూడెంకు చెందిన అర్చకుడు అమ్మెదెవరుపు వెంకటేశ్వర్లు(48) మృతి చెందాడు. స్నానాల లక్ష్మీపురం జాతరలో మృతి చెందిన వారి బంధువులకు పింఢ ప్రధానం పెట్టి పూజలు నిర్వహిస్తారు. వైరా నదిలో పింఢ ప్రధాన పూజలు చేసేందుకు వచ్చిన అర్చకుడు వెంకటేశ్వర్లు అకస్మాత్తుగా గుండెపోటుకు గురయ్యారు. పింఢ ప్రధాన పూజలు చేస్తున్న వెంకటేశ్వర్లు గుండెపోటుతో అక్కడికక్కడే నిమిషాల వ్యవధిలోనే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎస్సై శాఖమూరి వీరప్రసాద్ ఘటనా స్థఆనికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. మృతుని వివరాలను సేకరించి ఆయన కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. స్నానాల లక్ష్మీపురం జాతరలో అర్చకులు గుండెపోటుతో మృతి చెందడం భక్తులను కలిచివేసింది.

## శ్రీనివాసరావు ఆశయాలను కొనసాగిద్దాం

***వైరా, ఫిబ్రవరి18,ప్రభాతవార్త:***

సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అమరజీవి కామ్రేడ్ వేదగిరి శ్రీనివాసరావు 3వ వర్ధంతి సభను ఘనంగా నిర్వహించారు. శ్రీనివాసరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బోడపట్ల రవీందరర్ అధ్యక్షతన జరిగిన సభలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు మాట్లాడుతూ నేడు దేశంలో రైతులు, కారినమకులు, కర్షకులకు పెద్ద ప్రమాదం పడవేసేవిధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న ప్రజా వ్యతిరేక చట్టాల వలన పెద్ద ప్రమాదం ఏరనపడిందని అన్నారు. ఈ దేశంలో 70% ప్రజలు చెల్లిసునతన్న పన్నులు, టాక్స్‌లు, ఇన్సూరెన్స్ కంపెనీలకు వచ్చే ఆదాయాన్ని బడా పెట్టుబడిదారరులకు దోచిపెడుతూ రైతులు, కార్మిక, కర్షకులకు రోడ్డున పడవేసేవిధంగా చట్టాలు తీసుకొస్తున్నారని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వాన్ని తిప్పికొట్టాలని, ఇదే యాదగిరి శ్రీనివాసరావుకు ఇచ్చే నిజమైన నివాళులు అన్నారు. ఈ కార్యక్రమంలో భూక్యా వీరభద్రం, ౹ సుంకర సుధాకర్, చింతనిప్పు చలపతిరావు, మల్లెంపాటి రామారావు, బొంతు సమత, హరి వెంకటేశ్వరరావు, అనుమోలు రామారావు, పైడిపల్లి సాంబశివరావు, కొంగర సుధాకర్, గుమ్మా నర్సింహారావు, మల్లెంపాటి ప్రసాదరావు, తోట కృష్ణవేణి, వేల్పుల మైకేల్, వడ్లమూడి మధు తదితరులు పాల్గొన్నారు.




## రోటరియన్ బసబ్ ఘోష్‌కు సన్మానం

సారపాక, ప్రభాతవార్త :



ఐటీసీ అనుబంధ సంస్థ అయినా రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్రా సారపాక వారి ఆధ్వర్యంలో స్థానిక ఐటీసీ ఆడిటోరియం ఆవరణలో సీనియర్ రోటరియన్ సబస్‌ఘోష్‌ను శనివారం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రోటరీ ప్రెసిడెంట్ రోటరియన్ టి.ఎస్.భాస్కర్ మాట్లాడుతూ .. బసబ్‌ఘోష్ సమాజానికి చేసిన సేవను గురించి కొనియాడారు. అనంతరం రోటరీయన్ సత్యనారాయణ తమ వంతు సహాయార్ధం బాలికల ఉన్నతి కొరకు లక్ష రూపాయల విరాళాన్ని గర్ల్స్ చైల్డ్ వెల్ఫేర్ కోసం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రోటెరియన్ సిదార్ధ్ మహంతి పాల్గొని బస్‌ఘోష్ చేసిన మంజి పనులను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి డా.విజయ్‌కుమార్, రాంబాబు, ఏ.కే.దాసు, ఉమామహేశ్వరరెడ్డి, ఎం.వీ.వీ.రెడ్డి, శ్యాంప్రసాద్, షేక్ భాషా, రవిశంకర్, మరదన శ్రీనివాస్, సాయిరాం, గుత్తేదారులు దుర్గాప్రసాద్, యు.వీ.రావు, ప్రసాద్, సుధాకర్‌రెడ్డి, ఆర్.దుర్గాప్రసాద్, సత్యనారాయణ, రోటరాక్టర్స్ ఖాదర్‌వలి, మురళి, వెన్సన్ తదితరులు పాల్గొన్నారు.

## సంత్ సేవాలాల్ మహారాజ్‌ను యువత స్ఫూర్తిగా తీసుకోవాలి

-ఏటిడివో నర్సింహారావు

భద్రాచలం, ప్రభాతవార్త :



భద్రాచలంలోని ఐటిడిఏ కార్యాలయం పక్కన ఉన్న గిరిజన భవనంలో సంత్ సేవాలాల్ మహారాజ్ 284వ జయంతిని పురస్కరించుకుని బంజారా నాయకులు, గిరిజన నాయకులందరూ కలిసి భోగ్ బండారో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భద్రాచలం ఏటిడివో నర్సింహారావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ .. స్వాతంత్ర్యం రాక ముందు బ్రిటిష్ వారి అరాచకాలకు సామాన్య ప్రజలకు అణిచివేతకు గురి అవుతున్నందుకు వారిని ఎదిరించడానికి బంజారాలందరిని ఏకం చేసి వారిని అడ్డగించిన ధీరుడు సంత్ సేవాలాల్ అని కొనియాడారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని ఆయన బంజారాలను ఏకం చేసి అందరిని ఒక తాటిపై నడిపినందుకు ఆయన సేవలను మార్గదర్శకంగా తీసుకుని ఆయన జయంతి రోజున భోగ్ బండారో కార్యక్రమం నిర్వహించి ఆయనను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు పోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లంబాడా ఉద్యోగ, ఉపాధ్యాయులు కృష్ణ, బన్సీలాల్, హరిశ్చంద్రనాయక్, గోవింద్, నాగులు, వీరన్న, సైదులు, బావసింగ్, సుదరు, భీష్మా, మోహన్‌లాల్, తారాచంద్, పూజారులు భిక్షం, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.



# శివనామస్మరణతో మారుమ్రోగిన చిన్నఅరుణాచల క్షేత్రం

**-దుమ్ముగూడెంలో గోదావరి వద్ద నందులకు ప్రత్యేక పూజలు**

**-సీతారాంపురం, చిన్నబండిరేవు శివాలయాలలో మహాశివరాత్రి పూజలు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని నర్సాపురం గ్రామంలో ఉన్న చిన్న అరుణాచల క్షేత్రంలో, పలు దేవాలయాల్లో శివనామస్మరణతో మారుమ్రోగింది. చిన్న అరుణాచల క్షేత్రంలో ఉదయం నుండి విశేష అభిషేకాలు, మహాన్యాసపూర్వక, ఏకాదశ రుద్రాభిషేకం, జ్యోతిర్లింగాలకు భస్మాభిషేకం, స్వామి వారి కళ్యాణం, తదితర కార్యక్రమాలను ఆలయ వ్యవస్థాపకుడు శివనాగస్వామి ఆధ్వర్యంలో శాస్త్రయుక్తంగా నిర్వహించారు. అరుణాచలేశ్వర స్వామి వారిని అర్ధనారీశ్వర అలంకారంతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చుట్టు పక్కల ప్రాంతాలకు చెందిన భక్తులు నర్సాపురం గ్రామంలో ఉన్న చిన్న అరుణాచల క్షేత్రానికి వెళ్ళి శివలింగాలకు అభిషేకాలు నిర్వహించారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే సీతారాంపురం గ్రామంలో ఉన్న శివాలయంలో, బండిరేవు గ్రామంలో ఉన్న శివాలయంలో భక్తులు మహాశివరాత్రిని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**-దుమ్ముగూడెం నందులరేవులో పూజలు**

దుమ్ముగూడెం గ్రామ సమీపంలోని గోదావరి వద్ద నందులరేవు సమీపంలో శివాలయం వద్ద నందులకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సమీప గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించి నందుల చుట్టూ ప్రదక్షణలు చేసి స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ముగిసిన సమ్మక్క సారలమ్మ గ్రాంట్ వాటీబాల్ టోర్నమెంట్

చర్ల, ప్రభాతవార్త :



సమ్మక్క సారలమ్మ గ్రాంట్ వాటీబాల్ టోర్నమెంట్ శనివారంతో విజయవంతంగా ముగిసాయి. మొదటి విజేతగా చర్ల మండలం సుందరయ్య కాలనీ నిలవగా రెండవ బహుమతి దుమ్ముగూడెం మండలం మారేడుబాక, మూడవ బహుమతి సుబ్బంపేట యువత దక్కించుకున్నారు. ఈ టోర్నమెంట్‌లో విజేతలకు కొర్సా వెంకటేశ్వరరావు ముఖ్యఅతిధిగా పాల్గొని బహుమతుల ప్రధానం చేశారు. ఈ టోర్నమెంట్‌కు ముఖ్య అతిథులుగా చర్ల మేజర్ పంచాయతీ సర్పంచ్, తెరాస మండల అధ్యక్షుడు సాయం రాజారావు, రైతు క్లబ్ చైర్మన్ కొత్తపల్లి ఆంజనేయులు, సీపీఐ నాయకులు కుంజా శ్రీనివాసరావు, ఏఎస్‌పీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోయం కామరాజు, ఏఎస్పీ రాష్ట్ర కార్యదర్శి పాండు హేమసుందర్, టోర్నమెంట్ కమిటీ నెంబర్స్ నూప నాగేశ్వరరావు, సోంది మల్లూరు నూప రమేష్, సోయం శ్రీను, మేడం విజయ్‌రామ్, పీఈటీ పోడియం సుధాకర్, పోడియం శ్రీను, ఈశ్వర్, సరియం లిల్లీ చర్ల, దుమ్ముగూడెం క్రీడాభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## పినపాక మండలంలో శైవక్షేత్రాలకు పోటెత్తిన భక్తజనం

పినపాక, ప్రభాతవార్త :

పినపాక మండలంలోని శైవక్షేత్రాలు శ్రీమహాశివరాత్రి పర్వదినం, శని త్రయోదశి, మాస శివరాత్రి ఒకే రోజు రావడంతో అత్యంత పుణ్యమైన రోజు కావడంతో శనివారం ఉదయం నుండి భక్తులు పోటెత్తి ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాకతీయుల వంశస్తుల కాలంలో నిర్మించిన శ్రీఉమా నీలకంఠేశ్వర స్వామి వారి ఆలయం ఆవరణంలో వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి దంపతులు సహకారంతో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వయంభు శ్రీ ఉమా నీలకంఠ స్వామికి ఏడూళ్ళ బయ్యారం గ్రామానికి చెందిన కుంజా కృష్ణదొర, మంగ దంపతులు గోవులను దానంగా సమర్పించారు. అదేవిధ:గా శ్రీ ఉమా నీలకంఠ స్వామివారిని మణుగూరు డీఎస్పీ రాఘవేంద్రరావు, స్థానిక సీఐ. రాజగోపాల్ దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సబ్ ఇన్స్‌పెక్టర్ నాగుల్‌మీరాఖాన్ పాల్గొన్నారు. అదేవిధంగా పినపాక నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు తన అనుచరులతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకురాలు పోలిబోయిన శ్రీనివాణి, ములుగు నియోజకవర్గ శాసనసభ్యురాలు సీతక్క కుమారుడు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ధనసరి సూర్య తమ అనుచరులతో ఆలయంలో శివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.



## శివాలయంలో పూజలు నిర్వహించిన ఎంపీపీ దంపతులు

పినపాక, ప్రభాతవార్త :



శనివారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మంల పరిధిలోని సీతంపేటలో గల కాకతీయుల కాలంలో నిర్మించిన శ్రీ రాజరాజేశ్వరి స్వామి ఆయలంలో మండల ఎంపీపీ గుమ్మడి గాంధీ దంపతులు ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఎంపీపీ గుమ్మడి గాంధీ దంపతులకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

# చొప్పకట్లపాలెం శివాలయానికి తన్నీరు విశ్వనాధం జ్ఞాపకార్ధం రూ. 6లక్షలు విరాళం

*బోనకల్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని చొప్పకట్లపాతలెం గ్రామంలోని మలినాధ మహానాగ శివాలయానికి ఆ గ్రామానికి చెందిన తన్నీరు విశ్వనాధం సామ్రాజ్యం దంపతుల జ్ఞాపకార్ధం వారి కుమారులు తన్నీరు కోటేశ్వరరావు, మాధవి దంపదులు రూ. 5లక్షలు, కుమార్తెలు శ్రీదేవి, వెంకటేశ్వరరావు, మంజు, రాముల కుమారులు నిఖిల్, లలిత, మానసలు రూ. లక్ష నిత్య నైవేద్య ఖర్చులకు శివరాత్రి పర్వదిన సందర్భంగా శనివారం అందజేశారు. గతంలో కూడా వీరు నూతన శివాలయ నిర్మాణంలో భాగంగా ఇదే ఆలయ అర్చకులు వేదమంత్రాల నడుమ పూజా కార్యక్రమాలు నిర్వహించి అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుబ్బారావు



మాట్లాడుతూ.... శివాలయ నిర్మాణానికి వీరు చేసిన కృషి అమోఘమన్నారు. అందరి సమిష్టి కృషితోనే శివాలయాన్ని అద్భుతంగా నిర్మించుకొని నిత్యం పూజలు జరుపుతున్నామన్నారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ..... గ్రామంలో నిర్మిస్తున్న శివాలయానికి తమ వంతు కృషి గతంలో చేశ్యామని, ఇప్పుడు నిత్య నైవేద్యానికి తమ సహాయ సహకారాలు అందించామన్నారు. తాము ఎక్కడ ఉన్నా గ్రామాభివృద్ధిలో తమ వంతు సహాయ సహకారాలు రానున్న రోజుల్లో కూడా అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దాతల స్నేహితులు సుబ్బారాయుడు, శ్రీకాంత్, శుక్లవర్ధన్‌రెడ్డి, సుబ్బారెడ్డి, గ్రామ సర్పంచ్ ఎర్రంశెట్టి సుబ్బారావు, ఉప సర్పంచ్ బోయినపల్లి వెంకటేశ్వర్లు, గ్రామస్తులు తాళ్ళూరి రామారావు, మండెపూడి వెంకటేశ్వరరావు, మండెపూడి రామారావు, తన్నీరు రవికుమార్, తన్నీరు రాధాకృష్ణ, హరికృష్ణ, బోయినపల్లి పకీరయ్య, బొగ్గవరపు బసవయ్య, బొగ్గవరపు సోమయ్య, పోలబోయిన శ్రీకాంత్, బోయిన శేఖర్‌బాబు, ఆలయ అర్చకులు రామకృష్ణ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా ప్రారంభమైన శివరాత్రి వేడుకలు

## -భక్త జనసంద్రంగా మారిన మృత్యుంజయస్వామి ఆలయం- శాస్త్రోక్తంగా స్వామివారి కళ్యాణం

*మధిర,ఫిబ్రవరి18 ప్రభాతవార్త*

మహాశివరాత్రి పర్వదిన వేడుకలు కాశీపవిత్రతకు మారుపేరుగా ఉన్న మధిరలోని మహిమాన్విత శ్రీ గంగాపార్వతి సమేత మృత్యుంజయస్వామి ఆలయంలో శనివారం అంగరంగ వైభవంగా జరిగాయి. శుక్రవారం అర్ధరాత్రి లింగోద్భవం సమయం నుండి స్వామివారికి మహారుద్రాభిషేకంతో ప్రత్యేక పూజలను ప్రారంభించారు. శనివారం బ్రహ్మీముహూర్తానికి ముందునుండే పెద్ద ఎత్తున భక్తులు స్వామి వారిని దర్శించుకునేందుకు భారులు తీరారు. పవిత్రతకు నెలవుగా ఉన్న ఆలయ పరిసరంలోని వైరానదిలో పితృదేవతల తర్పణాలను నిర్వహించిన అనంతరం భక్తులు స్వామికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. మధిర, ఎర్రుపాలెం, బోనకల్ మండలాలు, ఖమ్మం, కృష్ణాజిల్లాల పరిధిలోని గ్రామాల నుండే కాకుండా గుంటూరు, వరంగల్ ప్రాంతాలనుండి కూడా పెద్దఎత్తున భక్తులు తరలిరావడం గమనార్హం. వైరానదిలో నీరు ఉండడంతో భక్తులు స్నానాధికాలు, ఇతర కార్యక్రమాలను నిర్వహించుకున్నారు. భక్తుల తాకిడి ఎక్కువగా ఉండే పరిస్థితులకు అనుగునంగా ముందస్తు చర్యల్లో బాగంగా ఆలయకమిటి ఛైర్మన్ వంకాయలపాటినాగేశ్వరరావు, ఇవో కొత్తూరు జగన్మోహన్‌రావు ఏర్పాట్లను నిర్వహించగా, వైరా ఎసిపి రహమాన్ నేతృత్వంలో మధిర సిఐ వడ్డేపల్లి మురళి పట్టణ ఎస్ఐ సోమసతీష్‌కుమార్, అదనపు ఎస్ఐ స్వప్న, రూరల్ ఎస్ఐ నరేష్ ఆద్వర్యంలో సర్కిల్ పరిధిలోని బోనకల్, ఎర్రుపాలెం ఎస్ఐలు



కవిత, సురేష్, పోలీస్‌సిబ్బందితో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటుచేసి పర్యవేక్షించారు. మున్సిపాలిటీ ఛైర్‌పర్సన్ మొండితోక లతజయాకర్, కమీషనర్ అంబటిరమాదేవి ఆధ్వర్యంలో సిబ్బంది ఆలయపరిసరాలతో పాటు పట్టణంలోని ప్రధానవీధుల్లో సానిటేషన్ పై ప్రత్యేకదృష్టిసారించారు. దెందుకూరు పిహెచ్‌సి ఆధ్వర్యంలో వైద్యశిబిరాన్ని ఏర్పాటుచేసారు. శనివారం నుండి మంగళవారం వరకు ఇక్కడ శివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని జాతర కొనసాగనున్నది.

**విఐపిల ప్రత్యేక పూజలు :** పవిత్రతకు మారు పేరుగా ఉన్న మృత్యుంజయస్వామి ఆలయంలో శనివారం మధిర శాసనసభ్యుడు, సిఎల్‌పినేత మల్లుభట్టివిక్రమార్క సతీమణి నందిని, జిల్లాపరిషత్‌ఛైర్మన్ లింగాలకమల్‌రాజ్ దంపతులు, బిజెపి కిసాన్‌మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లిశ్రీధర్‌రెడ్డి, రీజినల్ ఇంటిలిజెన్స్ ఆఫీసర్ ఆర్.సాయిబాబు కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసారు. ప్రముఖ వైద్యుడు, పొంగులేటిశ్రీనన్నసేన నాయకుడు డా.కోటరాంబాబు తో పాటు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రముఖులు పెద్దఎత్తున తరలివచ్చి ప్రత్యేక పూజలను నిర్వహించారు. విఐపిలకు కమిటీఛైర్మన్ వంకాయలపాటి నాగేశ్వరరావు, అర్చకులు రాయప్రోలు సత్యనారాయణ శర్మ కమిటీసభ్యులు ఆలయమర్యాదలతో స్వాగతం పలికి ఆశీర్వాదాలను ఆందించి సత్కరించారు.

**స్వచ్ఛందంగా ప్రసాదాల వితరణ :**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో చక్కరపొంగలి, సాయిరక్ష హోమియోకేర్ అధినేత డా.బాబు ఆధ్వర్యంలో పులిహోరా, పొంగులేటిశ్రీనన్న రాంబాబన్న యువసేన ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లను, మధిర స్విమ్మర్స్ ఆసోసియేషన్ ఆధ్వర్యంలో భక్తులకు టమోటబాత్, దద్దోజనం పంపిణీ చేసారు..

అర్ధరాత్రి వైభవంగా జరిగిన స్వామివారి కల్యాణం : మంగళవారం అర్ధరాత్రి 12గంటలకు స్వామివారి కల్యాణవేడుక వైభవంగా నిర్వహించారు. వేదమంత్రాలు, పంచాహ్నికదీక్షతో కల్యాణతంతును ప్రధాన అర్చకుడు రాయప్రోలు సత్యనారాయణశర్మతో పలువురు అర్చకస్వాములు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఈవేడుకను తిలకించేందుకు తరలివచ్చారు.

# జాతరలో నేరస్తుల సంచారంపై పోలీసుల నిఘా

*మధిర,ఫిబ్రవరి18 ప్రభాతవార్త*

ప్రజల శాంతిభద్రతల పరిరక్షణతో పాటు అసాంఘీకశక్తులు, నేరస్తుల పట్ల అప్రమత్తను కనపరచడంలో మరోమారు తమ విధినిర్వహణాభాద్యతను సర్కిల్ పోలీసులు నిర్వహించారు. మధిరలోని శ్రీమృత్యుం జయస్వావి ఎవారి ఆలయంలో జరుగుతున్న శివరాత్రిమహోత్సవాల నేపధ్యంలో ఐదు రోజుల పాటు కొనసాగనున్న జాతరకు సంబందించి



మధిర సర్కిల్ పరిధిలోని మధిరటౌన్, రూరల్, బోనకల్, ఎర్రుపాలెం పిఎస్‌ల ఎస్‌హెచ్‌వోలు, 60మంది సిబ్బందితో సిఐ వడ్డేపల్లి మురళి నేతృత్వంలో ప్రత్యేక పర్యవేక్షణ ఏర్పాటు చేసారు. ఆకతాయిలు, ఈవ్‌టీజర్స్‌ను అదుపుచేసేందుకు 'షీ'టీం ప్రత్యేకంగా రంగలోకి దిగగా, ప్రత్యేకంగా సిసి కెమెరాలను ఏర్పాటు చేసినట్లు పట్టణ ఎస్ఐ సోమసతీష్‌కుమార్ తెలిపారు. బందోబస్తు విధులు నిర్వహిస్తున్న పోలీసులకు తోడు మఫ్టీలో పోలీసులు ప్రత్యేక నిఘాను ఏర్పాటుచేయడం కనిపించింది.

## ఏడుకొండలకు మార్పు స్వచ్ఛంద సంస్థ చేయూత

*బోనకల్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :*

జానకిపురం గ్రామంలో బ్రెయిన్ క్యాన్సర్‌తో బాధపడుతున్న గద్దల ఏడుకొండలు (20)కు మార్పు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రూ. 5వేలు ఆర్ధిక సహాయం చేశారు. మార్పు స్వచ్ఛంద సంస్థ సభ్యులు ముప్పారపు ఉపేందర్ కూతురు ముప్పారపు శాన్వి పుట్టిన రోజు సందర్భంగా రూ. 5వేలు ఆర్ధిక సహాయం చేశారు. నిరుపేద కుటుంబానిఇక చెందిన గద్దల ఏడుకొండలు తండ్రి గద్దల వెంకటరావు ఆటో డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్నాడని, తన కుమారుడికి వైద్యం చేయించుకోవడానికి దాతల సహాయం కోసం ఎదురుచూస్తున్న విషాన్ని వైరా పట్టణానికి చెందిన రాచమల్ల శ్రీను ద్వారా తెలుసుకున్న మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షరాలు గుడిమెట్ల రజిత శనివారం జానకిపురంలోని వారి ఇంటికి వెళ్ళి గద్దల ఏడుకొండలు ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకుని ఆర్ధిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా గుడిమెట్ల రజిత మాట్లాడుతూ... మానవత్వంతో దాతలు ముందుకు వచ్చి గద్దల ఏడుకొండలుకు సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. సమాజం పట్ల బాధ్యతగా ఆపదలో ఉన్నవారికి తమవంతు సహాయ సహకారాలు అందజేస్తున్న మార్పు స్వచ్ఛంద సంస్థ సభ్యులు, శ్రేయోభిలాషులను పలువురు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్పు స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి గుడిమెట్ల మోహన్‌రావు, సభ్యులు ముప్పారపు ఉపేందర్, షేక్ హాజిబాబా, రాచమల్ల శ్రీను, తేరాల సతీష్, గద్దల వెంకటరావు, గద్దల స్వరూపారాణి తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



*ఎర్రుపాలెం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :*

తెలంగాణలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ ధేశంలోనే తెలంగాణాను బంగారు తెలంగాణగా తయారు చేస్తున్నట్టువంటి ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదినోత్సవం సందర్భంగా స్దానిక బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్‌లో మండల పార్టీ ఆధ్వరనంయలో శుక్రవారం జన్మధిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్రుపాలెంలో కరుణ వృద్ధాశ్రమంలో మండల పార్టీ అద్యక్షులు పంబి సాంబశివరావు ఏర్పాటు చేసినటువంటి అన్నదాన కార్యక్రమాన్ని వృద్దులకు అందజేశారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ ఆపీసులో జరిగిన జన్మదిన వేడుకలలో మధిర వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ, మండల ఎంపీపీ దేవరకొండ శిరీష, మండల పార్టీ అధ్యక్షులు పంబి సాంబశివరావు, కార్యదర్శి ఎన్నం శ్రీనివాస్‌రెడ్డి, యువజన అధ్యక్షులు కొండపాటి సాంబశివరావు, వైస్ ఎంపీపీ సూరనేని రామకోటేశ్వంర్, ఎర్రుపాలెం సర్పంచ్ మొగిలి అప్పారావు, స్దానిక ఎంపీటీసీ షేక్ మస్తాన్‌వలి, కత్తుల పెద్ద గోపవరం ఎంపీటసీ సగ్గుర్తి కిషోర్‌బాబు, రాయన్నపాలెం సొసైటీ అధ్యక్షులు మదన్‌మోహన్‌రెడ్డి, వీసనవోలు సొసైటీ అధ్యక్షులు కుడుముల మధుసూదన్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ షేక్ హుస్సైన్, దేవరకొండ రవి, శీలం ఉమామహేశ్వరి, గుర్రాల పుల్లారెడ్డి, భాస్కర్‌రెడ్డి, బుడిగెల్లి ప్రకాష్, భాస్కర్‌రావులు కేక్‌ను కట్ చేసి ముఖ్యమంత్రికి జన్మధిన శుభాకాంక్షలు తెలిపారు.

# చిన్ననాటి స్నేహితుడికి చేయూత



*ఎర్రుపాలెం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :*

ఎర్రుపాలెం గ్రామానికి చెందిన నందిగం బాబురావు గత కొంతకాలంగా అనారోగ్య కారణాల వల్ల బాధపడటం వల్ల తోటి విద్యార్ధులైన 1991-92వ బ్యాచ్‌కు చెందిన తోటి క్లాస్‌మెంట్స్ సుమారు రూ. 22వేలు విలువగల ఆక్సిజన్ సామాగ్రిని, తను ఖర్చుల నిమిత్తంరూ. 2,500లు వితరణ చేసి మానవత్వం చాటుకున్న తోటి విద్యార్థులు ఇతరులకు ఆదర్శప్రాయంగా నిలిచారు. ఆక్సిజన్ సంబందించిన కిట్టును అందించిన వారిలో నందిగం వెంకట్‌నంద్రు వెంకటేశ్వరరావు, కలపాల ఏసురత్నం, కూరెళ్ళ మురళి లింగమూర్తి, హన్మంతరావు, జి నర్సింహారావు, కందుకూరి మోహన్‌బాబు, పులి నాగేశ్వరరావు, మెడసాని తిరుమల, వెంకట, సురేష్, ఆర్ శ్రీను, గోపాలకృష్ణ తదితరులు పాల్గొని తనకు కావాల్సిన ఆక్సిజన్ కిట్‌ను అందజేశారు.

# హరహర మహాదేవ.. శంబో.. శంకర..

★ శివనామస్మరణతో మార్మోగిన ఆలయాలు

★ భక్తులతో కిటకిటలాడిన వేయి స్థంబాల ఆలయం

★ ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి ఎర్రబెల్లి, చీఫ్ విప్ దాస్యం



**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**
మహాశివరాత్రి సందర్భంగా శనివారం హన్మకొండ నగరంలోని శివాలయాలు, ఆలయాలు ఉదయం నుండే భక్తులతో కిక్కిరిసాయి. భక్తుల కోలాహలం ఓ వైపు ఓమ్ నమ:శివాయ స్మరణతో ఆలయాల న్ని మర్మోగాయి. పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్, ఉన్నతాది .కారులు, ప్రజాప్రతినిధులు చారిత్రా త్మకమైన వేయి స్థంబాల ఆల యంలో మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు. శివభక్తులు ఉదయం నుండి పలు ఆలయాల్లో మొక్కులు సమర్పించ డానికి భారులు తీరారు. నగరం లోని ఆలయాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా నగన సీపీ రంగనాథ్ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. వెయ్యి స్థంబాల ఆలయంలో వివిపిల తాకిడితో క్యూలో నిల్చున్న సాధారణ భక్తులు కొంత ఇబ్బందికి లోనయ్యారు. నగరంలోని వెయ్యి స్థంబాల ఆలయంతో పాటు పద్మక్షమ్మ ఆలయం, మిట్టుగుట్ట రామలింగేశ్వర ఆలయం, వరంగల్ లోని భద్రకాళి ఆలయం, నగరం లోని పలు వీదులలో ఉన్న శివాలయాలు భక్త జనంతో కిటకిటలాడాయి.



## రామప్ప రామలింగేశ్వరుడిని దర్శించుకున్న కలెక్టర్ దంపతులు



**వెంకటాపూర్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :**
మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయంలోని శ్రీ రామలింగేశ్వర స్వామిని ములుగు జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య సతీసమేతంగా శనివారం దర్శించుకున్నారు. రామలింగేశ్వరుడి సన్నిధిలో ఆలయ పూజారులు కలెక్టర్ దంపతులకు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట తహసీల్దార్ మంజుల, ఎంపీఓ మమత, దేవాదాయ శాఖ సిబ్బంది, సంబంధిత అధికారులు ఉన్నారు.

## గ్రేటర్ వరంగల్ ప్రజలకు మహా శివరాత్రి శుభాకాంక్షలు

**మాజీ మంత్రివర్యులు**

**కొండా సురేఖ**

**మురళీధర్ రావు**



**వరంగల్ ప్రభాతవార్త ఫిబ్రవరి 18:**
తెలుగు రాష్ట్రాల్లోని ప్రజలందరికి మహాశివరాత్రి సంధర్భంగా కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ మురళీధర్ రావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంధర్భంగా కొండా సురేఖ మాట్లాడుతూ ఆ మహాదేవుని ఆశిస్సులతో ప్రజలందరూ సు:ఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. వచ్చే సంవత్సరం మహాశివ రాత్రి వరకు తెలంగాణ ప్రజల అభీష్టం నెరవేరాలని నియంత పాలన నుండి విముక్తి కలగాలని రాష్ట్ర ప్రజలందరూ ముక్త కంఠంతో నీలకంఠున్ని ప్రార్ధించాలని విజ్ఞప్తి చేశారు.

## క్రీడలను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం

**- మంత్రి దయాకర్‌రావు**



**పాలకుర్తి, ఫిబ్రవరి18 ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్రప్రభుత్వం సీఎం కేసీఆర్ క్రీడలను ప్రోత్సహిస్తూ నిధులు కేటాయిస్తున్నారని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శనివారం మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాలలో యువచైతన్య యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఒత్తిడిని జయించడానికి తోడ్పడుతాయని అన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసంతోపాటు స్నేహ సంబంధాలు పెంపొందుతాయని ఆయన అన్నారు. క్రీడల ద్వారా ఐకమత్యం పెరుగుతుందని, క్రీడాకారులు సమయస్ఫూర్తితో ఆటలు ఆడాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, యువచైతన్య యూత్ సభ్యులు క్రీడాకారులు పాల్గొన్నారు.

## శివనామ స్మరణతో మారుమోగిన సోమన్న ఆలయం

**- సోమన్నను దర్శించుకున్న మంత్రి**

**పాలకుర్తి, ఫిబ్రవరి18 ప్రభాతవార్త :**
పాలకుర్తిలోని శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయం శనివారం శివనామ స్మరణతో మారుమోగింది. భక్తులు వివిధ గ్రామాల నుంచి జిల్లాల నుంచి తరలివచ్చి ఉదయం నుంచి మెట్ల ద్వారా క్యూలైన్ల ద్వారా ఘాట్‌రోడ్డు ద్వారా తరలివెళ్లి స్వామివారలను దర్శించుకున్నారు. భక్తులు ఓం నమఃశ్శివాయ అంటూ స్వామి వారిని స్మరించుకుంటూ దర్శనం చేసుకున్నారు. మహాశివరాత్రి పర్వదినోత్సవాన్ని పురస్క రించుకుని ప్రముఖ పుణ్య క్షేత్రం, స్వయంభు శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆయన సతీమణి ఉషాదయకర్‌రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా పరకాల ఎమ్మెల్యే ధర్మారెడ్డి, జనగామ ఎమ్మెల్యే యాదగిరిరెడ్డి దంపతులు, ఎంపీ కవిత మహాభిషేకం నిర్వహించారు. వారికి ఆలయ అధికారులు అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం వారికి వేదాశీర్వచన అందించారు. శాలువాతో సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలు అందచేశారు.



## ఘనంగా ఉషాదయాకర్‌రావు పుట్టినరోజు వేడుకలు

**-కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి దయాకర్‌రావు**

**పాలకుర్తి, ఫిబ్రవరి18 ప్రభాతవార్త :**
రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సతీమణి ఉషాదయాకర్‌రావు జన్మదిన వేడుకలను మంత్రి క్యాంపు కార్యాలయంలో అత్యంత నిరాడంబరంగా జరిగాయి. ఈసందర్భంగా నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో మంత్రి దయాకర్‌రావు కేక్ కట్‌చేసి కేక్‌ను ఉషాదయాకర్‌రావుకు తినిపించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియచేశారు. ఈసందర్భంగా పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

**-కొడకండ్లలో...:**
మంత్రి దయాకర్‌రావు సతీమణి ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు జన్మదిన వేడుకలను పాలకుర్తి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ఈజీఎస్ రూరల్ డెవలప్‌మెంట్ డైరెక్టరన దళితరత్న అందెయాకన్న, మండలపార్టీ ఉపాధ్య క్షుడు ఎండి.అసిఫ్‌లు శుభాకాంక్షలు తెలిపారు.



## స్కైజిమ్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి బాడీ బిల్డింగ్ పోటీలు

**అభినందించిన ఎమ్మెల్యే, హాజరైన కార్పొరేటర్లు**

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్**
గ్రేటర్ వరంగల్ మహాన నగరం 22వ డివిజన్ తోట మైదానంలో స్కై జిమ్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి బాడీ బిల్డింగ్ పోటీలు వరంగల్ బాడీ బిల్డింగ్ అసోసియేషన్ వారు నిర్వహించారు. ఇందులో భాగంగా 50 నుండి 90 కిలోల వరకు దాదాపు 10 విభాగాలలో మిస్టర్ తెలంగాణ అండ్ మిస్టర్ వరంగల్ బాడి బిల్డింగ్ పోటీలు ఘనంగా నిర్వహించారు. మిస్టర్ వరంగల్ బాడీ బిల్డింగ్ పోటీలలో ఓవరాల్‌ను ఎండి ఖాజా కైవసం చేసుకోగా మిస్టర్ తెలంగాణ రాష్ట్ర స్థాయి పోటీలలో ఎన్ఎన్ కఫ్ హైదరాబాద్‌కు చెందిన శివ గెలుపొంది షీల్డ్, పథకాలను అందుకున్నారు. ఈ పోటీలకు క్రీడాభిమానులు, స్థానిక ప్రజలు తరలిరాగా వారిని బాడి బిల్డర్స్ తమ దేహ కండరాలతో బాడి బిల్డింగ్ చేసి ఉత్సాహపరిచారు. ఈ పోటీలను ఇంత అద్భుతంగా నిర్వహించినందుకు గాను వరంగల్ బాడీ బిల్డింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ పసుపునూరి శ్రీనివాస్‌ను వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా తెలంగాణ బాడి బిల్డింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ హరిసింగ్, వైస్ ప్రెసిడెంట్ ఎండి ఇంతియాజ్, సురేష్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బస్వరాజు కుమారస్వామి, ఆడెపు శ్రీనివాస్, దిడ్డి కుమారస్వామి, కార్యక్రమంలో స్కైజిమ్ శ్రీనివాస్‌తో రంజిత్ కడారి సదానందం, ప్రజ్ఞ గ్రూప్ నిర్వాహకులు జంగా ధర్మేంద్రచారి, దామోదర్, తదితరులు పాల్గొన్నారు.



# శివరాత్రి పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వనమా దంపతులు



*పాల్వంచ, ఫిబ్రవరి 18 - ప్రభాతవార్త:* మహాశివరాత్రి పర్వదినం సందర్భగా శనివారం పాల్వంచ పట్టణంలోని దేవాలయాల్లో కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు సతీమణి పద్మావతి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. పాత పాల్వంచలోని చింతలచెరువు కట్ట ఆత్మలింగేశ్వర స్వామి దేవాలయంలో, దమ్మపేట రోడ్డు శ్రీనివాసకాలనీ శివాలయంలో జరిగిన అభిషేకాల్లో వనమా దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, బీఆర్ఎస్ పట్టణ అద్యక్షుడు మంతపురి రాజుగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్వీఆర్కే ఆచార్యులు, నిర్వాహకులు మచ్చా శ్రీనివాసరావు, నాగార్జున, గౌతమి కృష్ణ, మహిపతి వెంకన్న, బీసీ సంఘం రవి తదితరులు పాల్గొన్నారు.




## ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం వితరణ

*కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 18 - ప్రభాతవార్త:*



ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక రైటర్బస్తీ గొల్లగూడెం 31వ వార్డులో ఉన్న నిరుపేద కుటుబానికి బియ్యం అందించారు. వారి దీన స్థితిని తెలుసుకున్న ఫ్రెండ్స్ ఫౌండేషన్ అధ్యక్షుడు శ్రీకాంత్, డేవీడ్లు 25 కేజీల బియ్యం అందించి ఆ కుటుంబాన్ని ఆదుకున్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## పంప్ ఆపరేటర్గా యాక్టింగ్ చేస్తున్న జనరల్ మజ్దూర్లకి ప్రమోషన్ కల్పించాలి

*కొత్తగూడెం, ఫిబ్రవరి 18 - ప్రభాతవార్త:*



సింగరేణి కొత్తగూడెం ఏరియా సివిల్ డిపార్ట్మెంట్లో పంప్ ఆపరేటర్గా యాక్టింగ్ చేస్తున్న జనరల్ మజ్దూర్లకి ప్రమోషన్ కల్పించాలని ఏరియా టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ను కోరారు. ఈ విషయంపై అధికారులతో మాట్లాడి తమకు న్యాయం చేయాలని కోరారు. ఉదోనయగులు, వారి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. రుద్రంపూర్, రామవరం ఫిల్టర్ బెడ్లో కొంత కాలంగా విధులు నిర్వహిస్తున్న జనరల్ మజ్దూర్లు కరుణాకర్, శ్రీపాల్రెడ్డి, ప్రదీప్ పంప్ ఆపరేటర్లుగా ప్రమోషన్ కల్పించాలని అన్నారు. సివిల్ డిపార్ట్మెంట్ లో ప్రమోషన్ పాలసీ, జనరల్ మజ్దూర్, వాల్ ఆపరేటర్, పంప్ ఆపరేటర్గా ఉందని, కానీ వాల్ ఆపరేటర్లుగా పంపు ఆపరేటర్లుగా విధులు నిర్వహించడం ఆసక్తి లేదని, వారు నిరాసక్తత తెలపడం వల్ల అధికారులు డైరెక్ట్గా జనరల్ మజ్దూర్లని యాక్టింగ్ ఇస్తూ ఆపరేటర్లుగా ఉపయోగించడం వల్ల వారికి జనరల్ మజ్దూర్ నుంచి పంప్ ఆపరేటర్గా పదోన్నతి లభించడం లేదని అన్నారు. ఈ సమస్యలపై జీఎం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తానని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో శనిగరపు కుమారస్వామి, గుబ్బల భాస్కర్, గోపి కుమార్, చెరిపల్లి నాగరాజు, నిమ్మల రాజేశ్వరరావు, రమాకాంత్, జైపాల్రెడ్డి, ప్రదీప్, కరుణాకర్, భాను కమల్, శంకు, శివరాం, దిల్దార్ఖాన్, రెహమాన్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు అన్నదానం

*పాల్వంచ, ఫిబ్రవరి 18 - ప్రభాతవార్త:*



మహాశివరాత్రి చాలా విశిష్టమైనది. ఎందుకంటే శనిత్రయోదశితో కూడిన మహాశివరాత్రి ఇటువంటి కలయిక 12 పుష్కరాలకు ఒకసారి మాత్రమే వస్తుంది. అంటే 144 సంవత్సరాలకు ఒక్కసారి వస్తుంది. ఇలాంటి శివరాత్రి మన తరానికి రావడం వల్ల అదృష్టం. ఈ శివరాత్రి సందర్భంగా బొల్లోరు గూడెంలోని లలిత కామేశ్వరి ఆలయంలో పులిహోర, రవ్వకేసరి, అరటిపండ్లు, శనగలు, వాసవీక్లబ్, వనితా క్లబ్, ఆర్యవైశ్య సంఘం నాయకులు ప్రసాదంగా వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం కన్వీనర్ చలువాది ప్రకాష్, వాసవీ క్లబ్ బాధ్యులు జూలూరి మల్లేష్, మణి, తాటికొండ సురేష్, నెమలిపురి వనజ, ధారా నరసింహారావు, పెండ్యాల రోజాలక్ష్మీ, చలువాది రాజ్యలక్ష్మీ, గర్రె శివ, ధారా పద్మ, రేపాక పద్మజ, స్వాతి, విశ్వాంబరి పాల్గొన్నారు.

## విద్యుద్దీపాలంకరణలో జామే మస్జీద్

*పాల్వంచ, ఫిబ్రవరి 18 - ప్రభాతవార్త:* షబే మేరేజ్ను పురస్కరించుకొని పాల్వంచ పట్టణంలోని జామే మస్జీద్ను లైటింగ్లతోసర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. శనివారం రాత్రంతా ముస్లీంలు భక్తిశ్రద్దలతో జాగారం చేస్తూ ప్రత్యేక ప్రార్ధనలు చేస్తున్నారు.



## శివరాత్రి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎడవల్లి దంపతులు

*పాల్వంచ, ఫిబ్రవరి 18 - ప్రభాతవార్త:*



కొత్తగూడెం నియోజకవర్గంలోని పాల్వంచ శ్రీనివాసకాలనీలో ఉన్న శివాలయంలో శివరాత్రి సందర్భంగా టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ, సుశీల దంపతులు శివుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఎడవల్లి మాట్లాడుతూ... శివరాత్రి రోజున భక్తులు శివుడికి భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహిసేనత ఆ బోళా శంకరుడు కోరుకున్న వారికి కొంగు బంగారమై కోరుకున్న వారి కోర్కెలు నెరవేర్చి చల్లగా చూస్తారని శివుడి అనుగ్రహం నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని అందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలు, పిల్లాపాపలతో చల్లగా నిండు నూరేళ్లు వర్దిల్లాలని శివయ్యకి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## అయ్యప్పస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

*పాల్వంచ, ఫిబ్రవరి 18 - ప్రభాతవార్త:* మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పాల్వంచలో ఉన్న శ్రీ అయ్యప్పస్వామి దేవాలయంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ప్రత్యేక పూజలు చేశారు. అయ్యప్పస్వామి దేవాలయం ప్రాంగణంలో ఉన్న శివాలయంలో ప్రత్యేక పూజలు చేయగా, ఆలయ ప్రధాన పూజారి బృందావనం నర్సింహామూర్తి నేతృత్వంలో అభిషేకాలు చేశారు. తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో మంతపురి రాజుగౌడ్, మిర్యాల కమలాకర్, ఎస్వీఆర్కే ఆచార్యులు, బోగిని శ్రీనరు తదితరులు పాల్గొన్నారు.



## కొత్తగూడెంలో ఛత్రపతి శివాజీ జయంతి శోభాయాత్ర

*కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 18 - ప్రభాతవార్త:* జిల్లాకేంద్రమైన కొత్తగూడెం నగరంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా కొత్తగూడెంలో ఉన్నటువంటి వివిధ హిందూ సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 19న ఆదివారం సాయంత్రం 5.30 గంటలకు పాత బస్ డిపో సెంటర్ నుంచి పోస్టాఫీస్ సెంటర్ వరకు బ్రహ్మండమైన శోభాయాత్ర ఉందని,




కనుక పార్టీలకు అతీతంగా పాల్గొని విజయవంతం చేయాలని విశ్వహిందూ పరిషత్ నాయకులు కోరారు. హైందవ చైతన్యమే భారత సంక్షేమం హిందువులంతా ఐకమత్యంగా ఉంటేనే మన దేశాన్ని, మన ధర్మాన్ని మనం రక్షించుకోలుగుతామని అన్నారు.

# హిమంతో 'హిరణ్య' స్వామి



### - మంచుతో శివయ్యను తయారు చేసిన నాలుగేళ్ల చిన్నారి

### - ప్రత్యేక పూజలు చేసిన కుటుంబ సభ్యులు

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 18 - ప్రభాతవార్త: బాలుడే కానీ అందరితో శబాష్ అనిపించుకున్నాడు... మణుగూరు సింగరేణి స్కూల్‌లో నాల్గవ తరగతి చదువుతున్న బి.సాయిదర్శన్ మదిలో ఒక ఆలోచన వచ్చింది. మహాశివరాత్రి పండుగ సందర్భంగా ఏదో ఒక కొత్తగా చేయాలనే ఆలోచన పుట్టింది. వెంటనే ఏం చేయాలి... ఎలా చేయాలని ఆ విద్యార్థి ఆలోచించసాగాడు.. మట్టితో, లేదా పేపర్లతో, థర్మకోల్‌తో.. ఇలా అన్నింటిని ఆలోచించి ఇవన్నీ రొటిన్‌గా అందరూ చేసేవే... కానీ నేను ఎవరూ చేయనట్టుగా కొత్తగా ఒక శివలింగాన్ని చేద్దామని తలంచాడు. శివనామస్మరణతో మొదలు పెట్టాడు. వెంటనే తనకు ఒక ఉపాయం తట్టింది. అనుకున్నదే తడవుగా శివలింగాకారాన్ని ఎప్పుడూ చూస్తునే ఉంటాం కాబట్టి ఆ శివలింగం ఎలా ఉంటుందో తన మనస్సులో అనుకున్నాడు. వెంటనే కింది భాగం, మధ్య భాగం, పైన లింగాకారం ఇలా మూడు భాగాలుగా చేయడానికి స్టీల్ పాత్రలు వాడాడు. రెండు గిన్నెలలో, ఒక గ్లాసులో నీళ్లు పోసి డీప్ ఫ్రిజ్‌లో ఉంచాడు. డీప్ ఫ్రీజ్‌లో నీళ్లు గడ్డకట్టిన తరువాత వాటిని చూసి బయటికి తీశాడు. వెంటనే ఆ పాత్రల నుంచి ఐస్ ముక్కలను తొలగించి ఒకదానిపై ఒకటి పేర్చి అద్భుతమైన శివలింగాన్ని సదరు చిన్నారి తయారు చేశాడు. అయితే అప్పటి వరకు తాను ఏం చేస్తున్నాడో కూడా చెప్పలేదు. మొత్తం పూర్తి అయిన తరువాత తన తల్లిదండ్రులకు చూపించాడు. శివరాత్రి నాడు శివయ్య దర్శనం కలిగిందంటూ వారు ఆనందం, ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. వెంటనే ఈ విషయాన్ని తమ ఇరుగుపొరుగు వారికి,



బందుమిత్రులకు తెలపడంతో పాటు ఆ శివలింగాన్ని ఫోటోలు తీసి వాట్సాప్‌లో బందుమిత్రులకు పంపించారు. ఇది చూసిన వారంతా ఆ విద్యార్థి ఆలోచనను మెచ్చుకున్నారు. శివుడి ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదని అంటారు కదా... అలా శివయ్య ఆజ్ఞతోనే హిమంతో అద్భుతమైన శివలింగాకారం వచ్చిందంటూ అందరూ చిన్నారిని అభినందించారు. కుటుంబ సభ్యులంతా మంచుతో తయారు చేసిన శివలింగానికి పూజలు చేశారు.

## శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే పాయం ప్రత్యేక పూజలు

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 18: మణుగూరు మండల కేంద్రంలోని హనుమాన్ టెంపుల్ సమీపంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో పినపాక మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీవీ సుబ్బారెడ్డి, ఏఎం చారి, నిట్టా జీవరత్నం, శంకరాచారి, నర్సింహాచారి, కటూకూరి శ్రీనివాసరావు, గోసుల శ్రీను, పాతూరి వెంకన్న, దొడ్డపనేని మధుకూమార్ తదితరులు పాల్గొన్నారు.



## శంభో శివ శంకర..

### -శ్రీ నీలకంఠేశ్వరుడి ఆలయంలో పోటెత్తిన భక్త జనం

### -అత్యంత భక్త శ్రద్ధలతో పూజలు

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 18: మండలంలో మహాశివరాత్రి పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు తరలి రావడంతో శ్రీ నీలకంఠేశ్వరుని ఆలయాలు పోటెత్తాయి. ఆలయాలకు భారీ సంఖ్యలో తరలి వచ్చిన భక్తులు మహా శివుడిని దర్శించుకున్నారు. అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మణుగూరు పురాతన శ్రీ నీలకంఠేశ్వరుని ఆలయంలో, మణుగూరు ఏరియా పీవీ కాలనీ శ్రీ చంద్రమౌళీశ్వర ఆలయం, కొండాయి గూడెంలోని శ్రీ మహా శైవ క్షేత్రంలో మహా శివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. శనివారం తెల్లవారు జాము నుంచే భక్తులు పెద్ద ఎత్తున గోదావరికి తరలి వెళ్లి పుణ్య స్నానాలు ఆచరించి అక్కడి నుండి శివాలయాలకు వెళ్లి మహా శివుడిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు, శివలింగ పూజలు నిర్వహించారు. ఆయా ఆలయాల వద్ద ఆలయ కమిటీల నిర్వహకులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా ప్రత్యేంగా ఏర్పాట్లు చేసి అన్ని సౌకర్యాలు కల్పించారు. మణుగూరు పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మణుగూరు డిఎస్పీ ఎస్వీ రాఘవేంద్రరావు పర్యవేక్షణలో సీఐ ముత్యం రమేష్, ఎస్సైలు పురుషోత్తం సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు. మణుగూరు వాసవీ, వనిత వైభవం క్లబ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో మణుగూరు శ్రీ నీలకంఠేశ్వరుని ఆలయం వద్ద మజిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. దానధర్మ ట్రస్ట్ నిర్వహకురాలు గంటా రాధ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రభలతో మణుగూరు శ్రీ నీలకంఠేశ్వరుని ఆలయానికి ఊరేగింపుగా వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమె ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయాల కమిటీల నిర్వహకులు పాల్గొన్నారు.







# హరినామ స్వరంతో మారుమోగిన కనకాదిగ్రుట్టలు

### - పల్లేరు వీరభద్రస్వామి దర్శనానికి పోటెత్తిన భక్తులు

చంద్రుగొండ, ఫిబ్రవరి 18 - ప్రభాతవార్త: హరినామ స్వరంతో అటవీ ప్రాంతం మారుమోగిపోయింది. పల్లేరు వీరభద్ర స్వామి దర్శనానికి భక్తులు భారీ సంఖ్యలో తరలిరావడంతో ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడాయి. మహాశివరాత్రిని పురస్కరించుకొని చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామశివారు అటవీ ప్రాంతం కనకాద్రి గుట్టల్లో కాకతీయ సామ్రాజ్యపు రాజు ప్రతాపరుద్రుడు నిర్మించిన అతి పురాతనమైన శ్రీ పల్లేరు వీరభద్ర స్వామి ఆలయంలో మహాశివరాత్రి వేడుకలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈకార్యక్రమానికి వంశపారంపర్యంగా పూజలు నిర్వహిసునతన్న పురోహితులు విప్పర్ల వెంకట రామకృష్ణమూర్తి ఆధ్వర్యంలో శివరాత్రి వేడుకలు నిర్వహిస్తున్నారు., ఈ దేవాలయం అటవీ మార్గంలో గుట్టల ప్రాంతాల్లో ఉండటంతో ఆలయ కమిటీ అదికారులు ప్రత్యేకంగా వాహనాలు ఏర్పాటు చేసి భక్తులను కొండపైకి చేరుస్తున్నారు. కొంతమంది భక్తులు కాలినడకన ఐదు కిలోమీటర్లు నడిచి వెళ్లి స్వామివారిని దర్శించుకున్నారు. అలాఏగ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సబ్ ఇన్‌స్పెక్టర్ గ్లోపల్లి విజయలక్ష్మీ బందోబస్తును ఏర్పాటు చేశారు. భక్తులందరికీ కొండపైనే భారీ అన్నదాన కార్యక్రమం కూడా ఏరఆ్పటు చేశారు.





ఈ దేవాలయానికి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గడ్, ఒరిస్సా, రాష్ట్రాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. రానరతి 12 గంటలకు నిర్వహించే స్వామివారి కల్యాణానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇంతటి ప్రాముఖ్యత ఉన్న ఈ దేవాలయానికి ప్రభుత్వ అధికారులు చిన్న చూపు చూడటంతో శిధిలావస్థకు చేరుకుంటుందని భక్తులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా ఎండోమెంట్ అధికారులు, పురావస్తు శాఖ అధికారులు, ప్రత్యేక చొరవ తీసుకొని భక్తులకు సౌకర్యార్థంగా రవాణా మార్గం, విద్యుత్ సౌకర్యం, ఏర్పాటు చేసేనత దేవాలయానికి పూర్వవైభవం, కాకతీయుల కోటను సంరక్షించుకోవచ్చని భక్తులు వేడుకుంటున్నారు. స్వామివారిని దర్శించుకున్న



ప్రముఖులు జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దారా వెంకటేశ్వరరావు, జిల్లా సీనియర్ నాయకులు మాలోత్ భోజ్యా నాయక్, వైస్ ఎంపీపీ నరుకుళ్ల సత్యనారాయణ, గానుగపాడు సహకార సంఘం సొసైటీ చైర్మన్ చెవుల చందర్‌రావు, నన్నక సంపత్, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జిల్లా అద్యక్షుడు కొదుమూరి దయాకర్, అంతటి రామకృష్ణ, ఆలయ కమిటీ బాధ్యులు బొర్రా సురేష్, హోటల్ నాగా, జర్నలిస్టు రహీం తదితరులు పాల్గొన్నారు.



# పలు శైవ క్షేత్రాలను సందర్శన : నగర మేయర్

ఖమ్మం కార్పొరేషన్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :

శివరాత్రి పర్వదినం సందర్భంగా ఖమ్మం నగర మేయర్ పూనుకొల్లు నీరజరాం బ్రహ్మం కుటుంబ సభ/యులు కుటుంబ సమేతంగా శనివారం తీర్దాత గ్రామంలోని శ్రీ సంఘమేశ్వరస్వామి ఆలయం (కూడలి), కాల్వవోడ్డు లోని శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ సమేత శ్రీ గుంటి మల్లేశ్వర స్వామి స్వయంభు దేవస్దానం, సుగ్గుల వారి తోట శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వరస్వామి దేవాలయం దంసలాపురం శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి సమేత శ్రీ శంభు లింగేశ్వరస్వామి దేవాలయం, ఇండస్ట్రీయల్ ఏరియా 4వ డివిజన్‌లోని విశాలాక్షి సమేత కాశి విశ్వేశ్వరస్వామి వారి దేవస్తానంలో అభిషేక కార్యక్రమాలు నిర్వహించి, ప్రత్యేక పూజలు, మహా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.... శనివారం ప్రత్యేకమైన రోజు ఎందుకనగా శని త్రయోదశి, మాస శివరాత్రి, మహాశివరాత్రి, మూడు ఒకే రోజు రావటం విశేషం. కనుక రాష్ట్ర ప్రజలు ఖమ్మం నగర ప్రరజలు శివ భక్తులకు ఆ పరమశివుడి ఆశీస్సులతో ప్రజలందరికి సకల సౌభాగ్యాలు, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని



ప్రార్దిస్తూ ప్రజలందరికి మమా శివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ వారి కుటుంబ సభ్యులు సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, 36వ డివిజన్ పసుమర్తి రామ్మోహన్‌రావు, 16వ డివిజన్ కార్పొరేటర్ మెడారపు వెంకటేశ్వర్లు, 6వ డివిజన్ కార్పొరేటర్ నాగండ్ల కోటేశ్వరరావు, 4వ డివిజన్ కార్పొరేటర్ దండా జ్యోతిరెడ్డి, అయ్యప్పరెడ్డి మంత్రి పిఎ చిరుమామిళ్ళరవి కిరణ్, సుడా డైరెక్టర్ దేవరభక్తిని కిషోర్, నాయకులు ఆళ్ళ అంజిరెడ్డి, బ్రహ్మారెడ్డి, కన్నం ప్రసన్న కృష్ణ, మందడపు ప్రసాద్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, కృష్ణారెడ్డి, నరేంద్రరెడ్డి, బాలకోటిరెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్‌లు, ఈవోలు, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## శ్రీ సంగమేశ్వర ఆలయంలో కలెక్టర్, పోలీస్ కమిషనర్ ప్రత్యేక పూజలు

ఖమ్మం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్, పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్ వారియర్‌లు కుటుంబ సమేతంగా ఖమ్మం రూరల్ మండలం తీర్దాల శ్రీ సంగమేశ్వర ఆలయాన్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రసిద్ది గాంచిన శ్రీ సంగమేశ్వర ఆలయాన్ని ప్రతి సంవత్సరం మహాశివరాత్రి సందర్బంగా



దర్శించుకుంటామని ఈ ఏడు కూడా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్దించినట్లు వారు తెలిపారు. అనంతరం కలెక్టర్, పోలీస్ కమిషనర్ కుటుంబ సభ్యులు తీర్దాల జాతరకు రావడంతో ఆలయ నిర్వాహణ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికి తీర్ధప్రసాదాలు అందజేశారు.

## పాల్వంచ పట్టణంలో గంజాయి పట్టివేత

పాల్వంచ క్రైం, ఫిబ్రవరి 18 - ప్రభాతవార్త:

జిల్లా ఎస్పీ వినీత్ ఆదేశాల మేరకు పాల్వంచ డీఎస్పీ వెంకటేష్ పర్యవేక్షణలో పాల్వంచ పట్టణ పోలీసులు గంజాయిని పట్టుకున్నారు. పాల్వంచ పట్టణంలోని నవభారత్ ఏరియా ఓల్డ్ అన్నపూర్ణ హోటల్ ఎదురుగా విశ్వసనీయ సమాచారం మేరకు పాల్వంచ ఎస్సై నరేష్, జి.ప్రవీణ్‌కుమార్‌లు సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేస్తుండగా టీఎస్ 12 ఈయూ 5196 నంబర్‌గల మహేంద్రా బొలేరో వాహనం ఆపి తనిఖీచేయగా ఇదనదరు వ్యక్తులు అమ్మడానికి సిద్దంగా ఉంచిన గంజాయి సంచులను పట్టుకున్నారు. వారి వదనద నుంచి 75 కేజీల 400 గ్రాములు గంజాయిని స్వాధీనం చేసుకన్నారు. దీని విలువ సుమారు రూ.15 లక్షల వరకు ఉంటుందని పోలీసులు చెప్పారు., పట్టుబడిన వారిలో నల్గొండ జిల్లా కేతుపల్లి మండలం కిండక్రిందగూడెంకు చెందిన పుట్ట సతీష్, చింతూరు మండలం తూలుగొండ గ్రామానికి చెందిన వెంట్టి లక్ష్మణ్‌గా గుర్తించారు. వారి వద్ద నుంచి రెండ్ సెల్‌ఫోన్‌లు, ఒక బొలేరో వాహనం స్వాధీనం చేసుకున్నారు. నింధితులను అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## కర్రలోడ్ ట్రాక్టర్ బోల్తాపడి డ్రైవర్ మృతి

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



బూర్గంపహాడ్ మండలం సారపాకలోని ఐటీసీ కర్రలోడుతో వస్తున్న ట్రాక్టర్ ప్రమాదవశాత్తు బోల్తా పడగా డ్రైవర్ మృతిచెందిన సంఘటన శనివారం సోంపల్లి - బూర్గంపహాడ్ బ్రిడ్జి సమీపంలో చోటు చేసుకుంది. బూర్గంపహాడ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం .. దమ్మపేట మండలం దిబ్బగూడెం గ్రామానికి చెందిన పీకినేని వెంకటేశ్వరరావు (40) డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో ఐటీసీకి జామాయిల్ కర్ర లోడును తీసుకుని సోంపల్లి వైపు నుండి బూర్గంపహాడ్ వైపు వస్తుండగా బ్రిడ్జి సమీపంలో ఒక్కసారిగా ప్రమాదవశాత్తు ట్రాక్టర్ పక్కనే ఉన్న వరి పొలంలో బోల్తా పండింది. ఈ ఘటనలో ట్రాక్టర్ కింద పడిన డ్రైవర్ వెంకటేశ్వరరావు అక్కడి క్కడే మృతిచెందాడు. ఈ మేరకు ఎస్సై సంతోష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## కన్నుల పండువగా శివపార్వతుల కల్యాణం

### - చూసి తరించిన భక్తజనం

పాల్వంచ, ఫిబ్రవరి 18 - ప్రభాతవార్త:



పారిశ్రామిక ప్రాంతమైన జిల్లాలోని పాల్వంచ పట్టణంలోని చింతలచెరువు కట్టపై వేంచేసిన కాకతీయుల కాలం నాటి శ్రీ ఆత్మలింగేశ్వర స్వామి దేవాలయంలో శనివారం నాడు మహాశివరాత్రి వేడుకలు అంగరంగవైభవంగా జరిగాయి. శనివారం రాత్రి సమయంలో శివపార్వతుల కల్యాణ క్రతువును వేదపండితులు శాస్త్రోక్తంగా జరిపించారు. పెండ్లికొడుకుగా ఆత్మలింగేశ్వరుడు, పెండ్లి కుమార్తెలుగా పార్వతిదేవి, గంగాదేవిలు ఇరువైపులా స్వామివారి పక్కన పీటలపై కూర్చున్నారు. సిగ్గులొలికే అమ్మవార్లకు స్వామివారు మాంగళ్యధారణ



చేశారు. స్వామివారి వివాహ ఘట్టాన్ని భక్తులకు అర్ధమయ్యేలా వివరిస్తూ వేదపండితులు వివరిస్తూ కల్యాణ క్రతువులను ఆధ్యాంతం భక్తిపారవశ్యంతో జరిపించారు. ఇది చూసి భక్తజనం తరించారు. ముత్యాల తలంబ్రాలతో శివలీలా కల్యాణ మహోత్సవం కన్నుల పండువగా జరిగింది.



## రేపు ఖమ్మంలో కేఏ పాల్ సభ

### కృష్ణ ఫంక్షన్ హాల్‌లో జరిగే సభను విజయవంతం చేయండి.

### ప్రజాశాంతి పార్టీ ర్ట్రాష ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు కొండపనేని కృష్ణప్రసాద్

ఖమ్మం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :

ప్రజాశాంతి పార్టీ అధినేత కేఏ పాల్ బహిరంగ సభ ఈ నెల 20న ఖమ్మం బైపాస్ రోడ్‌లోని కృష్ణాఫంక్షన్‌హాల్‌లో జరుగుతుందని ఆ పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ మెంబర్ కొండపనేని కృష్ణప్రసాద్ శనివారం తెలిపారు. ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కొండపనేని కృష్ణప్రసాద్ మాట్లాడుతూ..... ప్రజాశాంతి పార్టీని గ్రామస్దాయి నుండి విస్తరింపజేయడం, బడుగు బలహీన వార్గల వారికి అవకాశాన్ని స్తూ నిజమైన నాయకత్వాన్ని తయారు చేస్తున్నామన్నారు. పార్టీని బలోపేతం చేయడానికి ఖమ్మం జిల్లాలో జిల్లా స్దాయి సమావేశాన్ని ఈ నెల 20న కృష్ణాఫంక్షన్ హాల్‌లో సాయంత్రం 6గంటలకు ఏర్పాటు చేశామన్నారు. ఈ సభకు పార్టీ అద్యక్షులు డా॥ కేఏ పాల్ హాజరుకానున్నట్లు తెలిపారు. 9సంవత్సరాలుగా రాష్ట్రంలో ఉద్యోగ అవకాశాలు రాక నిరుద్యోగ సమస్య పెరిగిపోయిందని, రైతులను పట్టించుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు. ఖమ్మం నగరంలో అర్హత కలిగిన సుమారు 450మంది జర్నలిస్టులు ఉంటే వారి ఇండ్ల స్దలాల కోసం 5ఎకరాలు కేటాయించడం దారుణమని, అర్హత కలిగిన జర్నలిస్టులందరికి కాలయాపన చేయకుండా నెల రోజుల్లోనే ఇండ్లస్దలాలు కేటాయించాలని అన్నారు. ఖమ్మం జిల్లా కో ఆర్డినేటర్ నాగరాజు, ప్రసాద్ తదతరులు పాల్గొన్నారు.




## ఎంసీ క్వార్టర్ల పార్కింగ్ నిర్మాణంకు రూ.1.47 కోట్ల నిధులు

**-టీబీజీకేఎస్ మణుగూరు ఏరియా బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు**

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 18:*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో ఎంసీ క్వార్టర్ల పార్కింగ్ షెడ్ నిర్మాణం కొరకు రూ.1.47 కోట్లు నిధులు సింగరేణి సంస్థ యాజమాన్యం మంజూరు చేయడం పట్ల టీబీజీకేఎస్ మణుగూరు ఏరియా బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు హర్షం వ్యక్తం చేశారు. ఆయన శనివారం స్థానిక జయశంకర్‌సార్ భవన్ టీబీజీకేఎస్ కార్యాలయంలో బ్రాంచి కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. తమ యూనియన్ విజ్ఞప్తి మేరకు యాజమాన్యం నిధులు మంజూరు విడుదల చేసిందన్నారు. త్వరలోనే ఎంసీ బ్లాక్‌లకు పార్కింగ్ సౌకర్యం కొరకు నిర్మాణం పనులు జరగనున్నాయన్నారు. యాజమాన్యం నిధులు విడుదల చేయడం అభినందనీయమని, ప్రత్యేంగా సింగరేణి డైరెక్టర్‌లకు, ఏరియా జీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో అబ్దుల్ రవూఫ్, డి.వీరభద్రయ్య, కాపా శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కంపెనీ క్వార్టర్స్‌కు కౌన్సిలింగ్

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 18:*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో కంపెనీ క్వార్టర్స్ కేటాయింపు ప్రక్రియలో భాగంగా శనివారం స్థానిక జీఎం కార్యాలయంలో హౌస్ అలాట్‌మెంట్ కమిటీ ఆధ్వర్యంలో సీ-2 క్వార్టర్స్‌కు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కౌన్సిలింగ్‌లో 6గురు ఉద్యోగులకు సీనియార్టీ ప్రకారం ఖాళీగా ఉన్న క్వార్టర్స్ కేటాయించినట్లు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్ తెలిపారు. అదే విధంగా డిఫెండెంట్ క్వార్టర్ కౌన్సిలింగ్ నిర్వహించి అర్హత మేరకు 5గురికి క్వార్టర్స్ కేటాయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్, ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, టీబీజీకేఎస్ నాయకులు డి.వీరభద్రయ్య, పర్సనల్ ఆఫీసర్ సింగు శ్రీనివాస్, ఉదయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మలేరియాపై అవగాహన

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 18:*

మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని చెరువు ముందు సింగారం గ్రామంలో మలేరియాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇటీవల గ్రామంలో మలేరియా పాజిటీవ్ కేసు నమోదు కావడంతో వారికి అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలోని ప్రజల రక్త నమూనాలు సేకరించి మందులు పంపిణీ చేసినట్లు, దోమల ముందు పిచికారి చేసినట్లు వైద్య సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగ్యానాయక్, అరుణ్‌బాబు, రాంప్రసాద్, పగిడమ్మ, సమ్మక్క, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి సందర్భంగా శైవక్షేత్రాలు భక్తులతో కిటికిట

*అశ్వాపురం,ఫిబ్రవరి18,ప్రభాతవార్త.*

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం మండలంలోని శైవక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. మండలపరిధిలోని చింతిర్యాలలో వున్న దక్షిణ కాశీ విశ్వేశ్వర త్రయోదశి జ్యోతిర్లింగ క్షేత్రంగా పేరొందిన శ్రీ రామభక్త ఆంజనేయ స్వామి ఆలయంలో,మండలకేంద్రంలో వున్న శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో, మొండికుంట-మల్లెలమడుగు మధ్యలోవున్న శ్రీ భ్రమరాంబిక మల్లికార్జునస్వామి ఆలయంలో, మల్లెలమడుగు- రామచంద్రాపురం మధ్యలోవున్న శివాలయానికి భక్తులు శనివారం ఉదయంనుండే భక్తులు బారులు తీరారు. శనివారం తెల్లవారుజామున సుప్రభాతసేవ, గోదావరినదికి నాగహారతి, గోదారమ్మకు పసుపు-కుంకుమ సమర్పణ, శివపార్వతులకు గోదావరినదిలో స్నానోత్సవం కార్యక్రమాలు నిర్వహించారు. అన్ని దేవాలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. మధ్యాహ్నం అన్నిదేవాలయాలలో అన్నదానం నిర్వహించారు. పినపాక మాజీ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, ఎంపీపీ ముత్తినేని సుజాత, నెల్లిపాక ప్రాధమి వ్యవసాయ సహకారసంఘం అధ్యక్షులు తుక్కాని మధుసూదన్‌రెడ్డి మల్లెలమడుగు శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం రాత్రి 11.30గంటలకు శ్రీశివ పార్వతుల కళ్యాణం జరిపించేందుకు సకల సౌకర్యాలు పూర్తిచేసినట్లు ఆలయ నిర్వహణ కమిటిసభ్యులు తెలిపారు. దేవాలయాలను విద్యుద్దీపాలతో అలంకరించి, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా తగిన చర్యలు చేపట్టారు.



# దర్జాగా బియ్యం జీరో దందా

**-పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న బియ్యం దుకాణాలు**

**-ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి**


**-పట్టీంచుకోని సివిల్ సప్లైఅధికారులు**

*మణుగూరు రూరల్,ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దినదినాభివృద్ధి చెందుతున్న మణుగూరు పట్టణంలో కొంతమంది బియ్యం వ్యాపారులు ఎలాంటి అనుమతులు లేకుండా దర్జాగా జీరో బియ్యం దందా కొనసాగిస్తూ.... ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారు. మణుగూరు పట్టణంలో రోజురోజుకు బియ్యం దుకాణాలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. భద్రాద్రి థర్మల్‌పవర్ ప్లాంట్, కూలీలు ,బయ్యారం, పినపాక, అశ్వాపురం, మండలాల నుండి కాక దూర ప్రాంతాల నుండి ఎంతో మంది మణుగూరు నుండి బియ్యాన్ని ఎక్కువ మొత్తంలో కొనుగోలు



చేస్తుంటారు. ఇదే అదునుగా.... ఏజెన్సీ ఏరియాలోని ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని కొంతమంది వ్యాపారులు భారీ మోసాలకు పాల్పడుతూ సొమ్ము చేసుకుంటు న్నారు. మానవునికి నిత్యం అవసరమయ్యే బియ్యాన్ని బ్రాండ్‌రైస్, వింతవింత, పేర్లతో, కలర్స్ బ్యాగ్‌లలో చూపి అమాయక గిరిజన వాసులను దోచుకుంటున్నారు. తిరువూరు మిర్యాలగూడెం, కోదాడ, తదితర ప్రాంతాల నుండి అక్రమంగా బియ్యం లోడ్లు దిగిమతి చేసుకొని విచ్చలవిడిగా లైసెన్స్‌లు లేకుండా అమ్మకాలు కొనసాగిస్తున్నారు. పట్టణంలోని కొన్ని దుకాణాలకు కాకుండ చుట్టుపక్కల ప్రాంతాలైన బయ్యారం, కరకగూడెం, కాటాపురం, రాజుపేట, మంగపేట, జానంపేట, ఏటూరునాగారం ప్రాంతాల వరకు బియ్యాన్ని సరఫరా చేస్తున్నట్లు సమాచారం. మరికొంత మంది వ్యాపారులు, అక్రమంగా ఏ విధమైన పత్రాలు లేకుండ ఇండ్లలో, గోడౌన్‌లలో, ఖాళీగా ఉన్న గదుల్లో ఉంచి పబ్లిక్‌గానే అమ్ముతున్నారు. పట్టణంలో కొంతమంది వ్యాపారులు లావాదేవీలకు లెక్కలు చూపకుండా జీరో దందా కొనసాగిస్తు వినియోగదారుల నెత్తిన టోపి పెడుతున్నారు. తద్వారా ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి పెడుతున్నారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు (సివిల్‌సప్లై అధికారులు)ఇలాంటి అనుమతులు లేకుండా వ్యాపారులు నిర్వహించే వారిపై చర్యలు తీసుకోవాలని స్థానిక,ప్రజలు,ప్రజా సంఘాలు కోరుతున్నాయి.



# న్యూ జనరేషన్ హీరో జ్యూమ్110 సీసీ స్కూటర్

**-మణుగూరు శ్రీభార్గవ ఆటోమొబైల్స్‌లో నూతన స్కూటర్ ఆవిష్కరించిన రేగా సుధారాణి**

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 18:*

న్యూ జనరేషన్ స్కూటర్ హీరో జ్యూమ్ 110 సీసీ అని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సతీమణి రేగా సుధారాణి అన్నారు. ఆమె శనివారం మణుగూరు శ్రీ భార్గవ ఆటోమొబైల్స్ హీరో షో రూం నందు నూతంగా మార్కెట్‌లోకి వచ్చిన హీరో స్కూటర్ ఎక్స్ జూమ్ 110 సీసీని ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కొత్త జనరేషన్‌కు అనుగుణంగా ఎప్పటికప్పుడు హీరో మోటో కార్ సరికొత్త మోడల్స్‌ను నూతన టెక్నాలజీతో మనకు పరిచయం చేస్తుందన్నారు. ఈ జ్యూం 110 సీసీలో కార్నర్ లైట్, బెండింగ్ లైట్స్, డిజిటల్ మీటర్స్, బ్లూటూత్ కనెక్టివిటీ, ప్రాజెక్టు ప్రొజెక్టర్ హెడ్ ల్యాంప్స్ వంటి సదుపాలయాలు ఉన్నాయని శ్రీభార్గవ ఆటోమొబైల్స్ హీరో షోరూం యాజమాని నాసిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, మణుగూరు మండల రెడ్డి సంక్షేమ సమాఖ్య నాయకులు ఎన్.వెంకటేశ్వరరెడ్డి, ఏ.అశోక్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, జి.అవినాష్‌రెడ్డి, గణేష్‌రెడ్డి, ఎస్.శ్రీనివాసరెడ్డి, ఎస్.వెంకటరెడ్డి, మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ నాయకులు అడపా అప్పారావు, బొలిశెట్టి నవీన్, ముద్దంగుల కృష్ణ, షోరూం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# పరమేశ్వరునికి ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక అభిషేకాలు

ఇల్లెందు, ప్రభాతవార్త : మహావివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఇల్లెందు పట్టణంలోని కలాసీ బస్తీ 18వ వార్డులో గల పాత శివాలయంలో ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ, హరిసింగ్‌నాయక్ దంపతులు శనివారం ప్రత్యక పూజలు నిర్వహించారు. కుటుంబ సమేతంగా పరమేశ్వరునికి ప్రత్యేక పూజా కార్యక్రమాలైన అభిషేకాలు నిర్వహించారు. ఇల్లెందు నియోజకవర్గ ప్రజలందరికీ మహాశివరాత్రి పర్వదిన్నాన్ని పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలోని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో వర్థిల్లాలని, నియోజకవర్గం ఎల్లప్పుడూ సుభిక్షంగా ఉండాలని ఆ పరమేశివున్ని వేడుకున్నట్లు ఎమ్మెల్యే హరిప్రియ తెలిపారు.

## భక్తులతో శివాలయాలు కిటకిట

మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం వేకువజామునుంచే శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి.





శివనామంతో భక్తులు అభిషేకాలు చేసి పునీతులయ్యారు. ఇల్లెందు పట్టణంలోని మెయిన్‌రోడ్డు శివాలయంలో తెల్లవారుజాము మూడున్నర గంటల నుంచే భక్తులతో సందడి మొదలైంది. ఈ ఆలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్ దంపతులు కుటుంబ సమేతంగా పాల్గొని మహాన్యాస రుద్రాభిషేకం, ఇతర పూజాదికాలలో పాల్గొని పూజలు చేశారు. 18వ వార్డులోని కలాసీబస్తీలోని పాత శివాలయంలో ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ దంపతులు పాల్గొని పూజలు చేశారు. హరిహర క్షేత్రంలో కూడా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. ఇల్లెందు సమీపంలోని కారేపల్లి మండలం కోటిలింగాల వద్ద కూడా భక్తులతో కిటకిటలాడింది. రాత్రి వేళ ఆలయాల్లో శివపార్వతుల కల్యాణం నిర్వహించారు. టేకులపల్లి మండలంలోని శ్రీవీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో తెల్లవారుజాము నుంచి రుద్రాభిషేకం నిర్వహించగా, ఉదయం శ్రీవీరబ్రహ్మేంద్ర స్వామి కల్యాణం నిర్వహించారు. రాత్రి శివపార్వతుల కల్యాణం చేశారు. ఇల్లెందు, టేకులపల్లి మండలాల్లోని పలు శివాలయాల్లో భక్తుల సందడి పెరిగింది. రాత్రి వేళ జాగారం చేసేందుకు ఆలయ కమిటీలు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

# ఘనంగా శివపార్వతుల కళ్యాణం

టేకులపల్లి, ప్రభాతవార్త: మండల పరిధిలోని పలు ఆలయాల్లో శివరాత్రి పండుగ సందర్భంగా శనివారం శివపార్వతుల కళ్యాణం వైభవంగా నిర్వహించారు. బోడులోని గణపతిదేవాలయం, సిద్దారంలోని సోమలింగేశ్వర ఆలయం, కొండంగుల బోడులోని కొత్తకొండ వీరభద్రస్వామి ఆలయం, ఇప్పలతండాలో లింగభసమేశ్వర స్వామి ,కొప్పురాయి, లచ్చగూడెంలోని ఆలయంలో శివపార్వతుల కళ్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు ముఖ్యంగా మహిళలు ఆలయాలకు భారీగా



తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఆదేవిధంగా టేకులపల్లిలోని శ్రీ గోవిందమాంబ సమేత శ్రీశ్రీశ్రీ పోతులూరి వీరభ్రమేంద్రస్వామి ఆలయంలో బ్రహ్మంగారి కళ్యాణం కన్నుల పండువగా నిర్వహించారు. రాత్రి శివపార్వతుల పెళ్లి జరిపించారు. టేకులపల్లి సీఐ ఇంద్రసేనరెడ్డి దంపతులు పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి



ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొప్పురాయి పంచాయతీలో శివరాత్రి పండుగా పర్వదినాన్ని పురష్కరించుకొని గ్రామంలోని మహిళలకు పీఆర్‌టీయు జిల్లా అద్యక్షులు దేవవరపు వెంకటేశ్వర్లు సుజాత దంపతులు చీరలను పంపిణి చేశారు.

# అభివృద్ధికి కేరాఫ్ ఇల్లెందు



**- ర్త్రాషంలోనే ఇల్లెందు నెంబర్ వన్**
**- నేటి నుంచి రెండు రోజులు వార్డులో పర్యటన**

ఇల్లెందు, ప్రభాతవార్త : అభివృద్ధికి కేరాఫ్‌గా ఇల్లెందు మారింది. రాష్ట్రంలో ఇల్లెందు మున్సిపాలిటీ నెంబర్ వన్‌గా నిలిచింది. అభివృద్ధికి సహకరించిన ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రులు కేటీఆర్, పువ్వాడలకు ధన్యవాదాలని ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఇల్లెందు మున్సిపాలిటీకి రూ.25 కోట్లు ఎస్‌డీఎఫ్ నుంచి, కేటీఆర్ టీయూఎఫ్ఐడీసీ నుంచి రూ.14.76 లక్షలు మంజూరీ చేశారని తెలిపారు. గత నెలలో కౌన్సిలర్లు అందరినీ పిలిచి ప్రతి వార్డులో రూ.50 లక్షలతో ఏఏ అభివృద్ధి పనులు కావాలో లిస్టు ఇవ్వండని అడిగితే సొంత లాభం కోసం వేరే రాష్ట్రంలో ఉంటున్నారంటే వారి స్వార్థం ఎంత ఉందో అర్థం అవుతుందన్నారు. పార్టీ బీ ఫారం ఇచ్చి గెలిపించిన కౌన్సిలర్లను చేస్తే వారు స్వార్థం ప్రజలు చూస్తున్నారని వీరి కోసం గత 15 రోజులుగా ఎదురు చూస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి నుంచి వచ్చిన నిధుల అభివృద్దిని ఆపుకోలేమని, కొంత మంది కౌన్సిలర్లు అందుబాటులో లేని కారణంగా ఈనెల 19, 20 తేదీల్లో ప్రతి వార్డులో పర్యటించి అందుబాటులో ఉన్న ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులతో చర్చించి, ప్రతి వార్డుకు రూ.50 లక్షలతో ఏఏ పనులు చేపట్టాలో వార్డు ప్రజల అభిప్రాయంతో అభివృద్ధి పనుల లిస్టును తయారీ చేసి త్వరతిగతిన అభివృద్ధి పనులు చేసేందుకు ఎ ం య ట న చే న న్నా వు ని అ ం ద ం ా న హ క రిం చా ల ని ఎమ్మెల్యే తెలిపారు. ఈనెల 19న 1 నుంచి 12 వార్డులు, 20వ తేదీన 13 నుంచి 24వ వార్డు వరకు పర్యటించి అభివృద్ధి పనులు చేపట్టేవి నిర్ణయిస్తామని తెలిపారు. రెండు రోజుల పర్యటనలో మున్సిపాలిటీ ప్రజా ప్రతినిధులు, పార్టీ పట్టణ కమిటీ నాయకులు, కార్యవర్గ సభ్యులు, వార్డు అధ్యక్షులు, కార్యదర్శులు, అనుబంధ సంఘాలు, యువజన నాయకులు, మైనారిటీ నాయకులు, మహిళా నాయకులు, బీసీ, ఎస్టీ, ఎస్సీ అనుబంధ సంఘాల నాయకులతో పాటు పార్టీ అభిమానులు పాల్గనాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

# మున్సిపాలిటి అభివృద్ధికి కృషిచేస్తాం

డోర్నకల్,ఫిబ్రవరి18,ప్రభాతవార్త: గత మున్సిపల్ ఎన్నికల్లో మాపై నమ్మకంతో ప్రజలు గెలిపించడం జరిగిందని వారి నమ్మకాన్ని వమ్ముచేయకుండా దశలవారిగా మున్సిపాలిటి పరిధిలో అభివృద్ధి పనులు చేస్తామని ఛైర్మన్ వాంకుడోతు వీరన్న అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డులో వార్డు కౌన్సిలర్ కాల మౌనికజైన్‌తో కలసి ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇటీవల ముఖ్యమంత్రి మున్సిపాలిటీకి ప్రకటించిన నిధులతో సైడ్‌కాలువలు, ఇతర అభివృద్ధి పనులను చేపడుతామన్నారు. ఈ



కార్యక్రమంలో వారి వెంట వార్డు ప్రజలు తదితరులు ఉన్నారు.




## ప్రాణహాని ఉందని మున్సిపల్ ఛైర్మన్ ఫిర్యాదు



ఇల్లెందు, ప్రభాతవార్త : ఇల్లెందు మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు తనకు ప్రాణహాని ఉందని, రక్షణ కల్పించాలని కోరుతూ ఇల్లెందు సీఐ బానోత్ రాజుకు శనివారం ఫిర్యాదు చేశారు. ఇల్లెందు పట్టణంలోని స్టేషన్ బస్తీకి చెందిన కొండపల్లి గణేష్ (21వ వార్డు కౌన్సిలర్ భర్త) వాట్సప్‌లలో కౌన్సిలర్ గ్రూపు, స్టేషన్ బస్తీ యూత్ గ్రూపులు ఏర్పాటు చేసిన తనను దూషిస్తూ నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని, రెండు వాట్సప్ గ్రూపుల్లో 9701360881 నెంబర్‌ను యాడ్ చేసి తనకు తోచిన విధంగా ఇష్టానుసారంగా మెస్సేజ్ పెడుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. 15,20 రోజులుగా తనను, తన కుటుంబాన్ని మానసికంగా ఇబ్బంది పెడుతూ తన పరువుకు భంగం కలిగిస్తున్నారని, అతనితో ప్రాణహాని ఉందని తనకు రక్షణ కల్పించాలని పిర్యాదు చేశారు.

## కొత్త మండలాల ఏర్పాటుకై మార్చి 2 నుంచి పాదయాత్ర



ఇల్లెందు, ప్రభాతవార్త : కొమరారం, బోడు మండలాలతో పాటు ఇల్లెందును రెవిన్యూ డివిజన్‌గా ప్రకటించాలని కోరుతూ సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో మార్చి 2 ఉంచి పాదయాత్ర చేపట్టనున్నట్లు ఆ పార్టీ మర్రిగూడెం ప్రాంతీయ కమిటీ కార్యదర్శి జోగ కాంతారావు తెలిపారు. శనివారం ఇల్లెందు మండలం మర్రిగూడెంలో పూనెం కోటయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది. మార్చి 2న మర్రిగూడెం, బొంబాయితండా, పోలారం, పోచారం, కొమరారం, మాణిక్యారం తదితర సెంటర్లలో బహిరంగ సభలు జరుగుతాయని పాదయాత్రను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. పార్టీ నాయకులు ఆవునూరి మధు, చింత ఉదయ్, సర్పంచి రజితలు మాట్లాడారు. అన్ని వర్గాల ప్రజానీకం నూతన మండలాలు, రెవిన్యూ డివిజన్ ఏర్పాటు పాదయాత్రలో భాగస్వాములు కావాలని పిలపునిచ్చారు. కార్యక్రమంలో గొగ్గెల రాజు, ఇరప పగడయ్య, ఇరప విజయ్, జోగ రమేష్, పూనెం రాంబాబు పాల్గొన్నారు.

## తీర్దాల జాతరకు భారీగా తరలివెళ్లిన భక్తులు



కామేపల్లి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఖమ్మం రూరల్ మండలం తీర్దాల శ్రీసంగమేశ్వరస్వామి వారి జాతరకు కామేపల్లి మండలం నుండి భక్తులు శనివారం భారీగా తరలివెళ్లారు. వివిధ వాహనాల్లో ప్రత్యేకంగా కుటుంబసమేతంగా తరలివెళ్లి అక్కడ పూజలు నిర్వహించుకున్నారు. మొక్కులు కూడా చెల్లించుకున్నారు. గిరిజనులు సాంప్రదాయదుస్తులతో, ప్రభబండ్లతో జాతరకు తరలివెళ్లటం జరిగింది. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది జాతరకు గణనీయంగా భక్తులు తరలివెళ్లటం జరిగింది. భాసిత్‌నగర్ మిషన్ భగీరథ లైన్‌మెన్ చిల్లా కోటేశ్వరావు తదితరులు స్వామిని దర్శించుకుని పూజలు నిర్వహించడం జరిగింది.

## ఘనంగా శివరాత్రి పర్వదినం

### హరహర మహదేవ శంభోశంకర

*దమ్మపేట, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త*

మహాశివరాత్రిని పురస్కరించుకొని మండలంలో పలు శివాలయాలు భక్తులతో శనివారం కిటకిటలాడాయి. మండల కేంద్రం దమ్మపేటలోని అన్నపూర్ణసమేత విశ్వేశ్వర స్వామి ఆలయంలో, వడ్లగూడెంలో స్వయంభుగా వెలసిన దుర్గామల్లేశ్వరస్వామి గట్టు ఆలయంలో, గుర్వాయిగూడెం గ్రామ సమీపంలో గల కాకతీయుల కాలంనాటి అతి పురాతనమైనటు వంటి దుర్గేశ్వరస్వామి ఆలయం, దమ్మపేటలోని గాయత్రీ ఆశ్రమంలో గల అరుణాచలేశ్వరస్వామి



వారి ఆలయంలో అనేక మంది భక్తులు తెల్లవారుఝామునుండే ఆలయాల సన్నిధికి చేరుకొన్నారు. దీంతో ఆలయాల వద్ద భక్తులతో కోలాహలం నెలకొంది. భక్తులు శివనామస్మరణతో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. పలువురు భక్తులు ఉపవాసాలు ఆచరించి భోలాశంకరుడికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరపడం జరిగింది. గుర్వాయిగూడెం ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు చుట్టుపక్కల గ్రామాల నుండి వచ్చి స్వామివారిని దర్శించుకొని పూజలు చేశారు. అనంతరం ఆలయాల్లో శివకల్యాణ మహోత్సవానికి ఏర్పాట్లు చేశారు.

**అభిషేకాలు నిర్వహించిన పొంగులేటి:**

మండల పరిధిలోని ముష్టిబండ సమీప శ్రీ భువనసుందరి సమేత దుర్గా మల్లేశ్వర స్వామి దేవాలయంలో మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి శనివారం తెల్లవారుజామున ప్రత్యేక అభిషేకాలు జరిపారు. స్వామివారిని దర్శించుకున్న పొంగులేటి ప్రత్యేక పూజలు చేశారు. ఆయనతో పాటు నియోజకవర్గ నాయకులు జారె ఆదినారాయణ పాల్గొన్నారు.

## శివనామస్మరణతో మారుమ్రోగిన శివాలయాలు

*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త*

మహాశివరాత్రి పర్వదినాన్ని మండలంలో భక్తులు శనివారం భక్తిప్రపక్తులతో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని కోనేటిబజారులో గల అన్నపూర్ణ సమేత విశ్వేశ్వరస్వామి ఆలయం, కన్యకాపరమేశ్వరి ఆలయంలో గల సదాశివ సోమేశ్వర స్వామి శివాలయం వద్ద, రెడ్డిగూడెంలోని గట్టు పోతురాజు స్వామి ఆలయం, మామిళ్ళవారి గూడెంలోని పురాతన మల్లేశ్వరస్వామి ఆలయంలో, వినాయకపురంలోని శ్రీశ్రీశ్రీ యంత్రరాజసహిత కాళేశ్వర స్వామి ఆలయంలో, గుర్రాలచెర్వులో స్వయంభుగా వెలసిన కనకదుర్గమ్మ ఆలయం, నారంవారిగూడెం కాలనీలో గల కాశీనాధుని ఆలయం వద్ద ఉదయం నుండి భక్తులు అధిక సంఖ్యలో



పాల్గొని పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

**నారంవారిగూడెం కాలనీలో:** మండల పరిధిలోని నారంవారిగూడెం కాలనీలో వేంచేసి ఉన్న ఒంకార కాశీనాద స్వామి వారి ఆలయంలో శివరాత్రి నేపధ్యంలో గణపతి పూజ, కంకణ ధారణ, నవగ్రహ మండపారాధన, మహాన్యాస రుద్రాభిషేకములు, అభిషేకాలు జరిపారు. మద్యాహ్నం భక్తులకు అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేక పూజలు,



అభిషేకాలతో ఆలయ ప్రాంగణాలు శివనామస్మరణతో మారుమ్రోగాయి.

**మల్లేశ్వర స్వామిని దర్శించుకున్న మెచ్చా:**

మండలంలోని మామిళ్ళవారిగూడెంలో వేంచేసి ఉన్న మల్లేశ్వర సామిని స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు శనివారం దర్శించుకొని పూజలు చేశారు. మహాశివరాత్రి పు రష్కరించుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బిర్రం వెంకటేశ్వరావు, వెంకన్నబాబు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## .బంజారాలలో జ్ఞానజ్యోతి వెలిగించినది సంతుసేవాలాల్ మహరాజ్

*దమ్మపేట రూరల్ ప్రభాతవార్త :*

లంబాడి,బంజారా వంటి సంచార జాతులలో జ్ఞానజ్యోతిని వెలిగించి, వారి జీవనశైలిని మార్చిన గురువు సంతుసేవాలాల్ మహరాజ్ అని ఇస్లావత్ శ్రీనివాసరావు అన్నారు. శనివారం నాగుపల్లి లో సంతుసేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. శ్రీనివాస్ మాట్లాడుతూ . భాల్యం నుండే ఇతరులపట్ల సేవాగుణం కలిగి ఉండటం ఆయనలో ప్రత్యేక లక్షనంగా ఉండేదన్నారు. లంబాడీలు, బంజారా జాతుల పరువు ప్రతిష్టల గుంరించి ముందుగానే ఊహించిన ఆయన అహింసా సిద్ధాంతానికి ఆనాడే పునాది వేశారు. ఆయా జాతులు సాంస్రృకతి సాంప్రదాయాలను కాపాడేందుకు కృషి చేశారు. సంచార జీవులుగా



జీవనం సాగిస్తున్న లంబాడీ,బంజారా లను తండాల వారీగా జీవించేలా అలవాటు చేసింది సేవాలాల్ అన్నారు. వివాహాలు, పూజా విధానాలు అలవాటు చేసి, మధ్యపానం, ధూమపానం లను పూర్తిగా విస్మరింపజేసి, వాటి వలన కలిగే నష్టాలను గురించి లంబాడా జాతులకు మేల్కొలిపాడు అన్నారు. క్రమేణా పశుపోషణ, ప్రకృతిపట్ల ప్రేమానురాగాలు, మొక్కలను నాటించడం వంటి సామాజిక స్థితిగతులపై అవగాహన కల్పించి అంబాడాలను చైతన్యవంతం చేసిన మహాగురువు సంతుసేవాలాల్ జయంతి వేడుకలు జరుపుకోవడం బంజారాలకు ఎంతో గర్వకారణం అన్నారు. చివరికి మహారాష్ట్ర లోని యావత్మల్ రుయి తండాలో 1806 ఏప్రియల్ 14న సహజ మరణం పొందారని , ఆయన జాతి కోసం చేసిన పలు సేవలను ఇప్పటికీ స్మరించుకుంటూ వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నాగమణి,ఆంగోతు వెంకటేశ్వరరావు, ధారా వత్ మహేశ్వరరావు,నునావత్ రాములు,భూక్యా రాంబాబు,మాధవి, తారామని, చెన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణం

*అన్నపురెడ్డిపల్లి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త*

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శనివారం తెల్లవారు జాము నుండే ఆలయానికి భక్తులుపోటెత్తారు. కోనేరులో స్నానాలు ఆచరించి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. శివనామ స్మరణతోహరిహరక్షేత్రం మారుమోగింది. జిల్లా యస్.పి వినీత్ జీ దంపతులు, జడ్పీ ఛైర్మన్ కోరం కనకయ్య దంపతులు, సమంతా కంపెనీ ఛైర్మన్ సమంతా, మాజీ శాసన సభ్యులు తాటి వెంకటేశ్వర్లుతో పాటు పలువురు ప్రముఖులు హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మద్యాహ్నం ఆలయ ప్రాంగణంలో మహా అన్నదానంలో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. సాయంత్రం శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు, సత్తుపల్లి శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్యలు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయినాగేంద్ర ఫెర్టిలైజర్స్ వారి



ఆద్వర్యంలో మంచినీటి సౌకర్యం కల్పించారు. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా కూచిపూడి, భరతనాట్యం నృత్య రూపకాలు, పలువురు సినీ, టి.వి జూనియర్ కళాకారులచే నిర్వహించిన హాస్యవల్లరులు భక్తులను అలరించాయి. సాంప్రదాయ రీతిలో శ్రీబాలాజీ వేంకటేశ్వర స్వామి వారి దేవాలయం నుండి మేళతాళాలతో పట్టువస్త్రాలు, ముత్యాలతలంబ్రాలను స్వామివారికి అందజేశారు. రాత్రి 10.30 నిమిషాలకు శాస్త్రోక్తంగా, అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణాన్ని పలువురు



దంపతులు పీటలపై కూర్చుని జరిపించారు. సి.ఐ సత్యనారాయణ, జూలూరుపాడు సి.ఐ వసంతకుమార్ లఆధ్వర్యంలో అన్నపురెడ్డిపల్లి యస్.ఐ షాహిన, చంద్రుగొండ యస్.ఐ విజయలక్ష్మి, జూలూరుపాడు యస్.ఐ గణేష్‌లు సుమారు 85 మంది సిబ్బందితో ప్రత్యేక పోలీస్ బందోబస్తు నిర్వహించారు. ఆలయ పున:నిర్మాణ కర్త మారగాని శ్రీనివాసరావు, దేవాదాయ, శాఖ ఇన్‌స్పెక్టర్ భేలేసింగ్‌ల పర్యవేక్షణలో ఆలయ మేనేజర్ పి.పి రమణ, భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయంలో ఏర్పాట్లు చేశారు.




## సిసిరోడ్డు పనులకు శంఖుస్థాపన



*దమ్మపేట రూరల్ ,ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :*

స్థానిక మండల పరిదిలోని వడ్లగూడెం, ముష్టిబండ రహదారి మధ్యలో స్వయంభూగా వెలసిన శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి ఆయలయానికి కోటి ముప్పై లక్షల రూపాయల నిధులతో సిసిరోడ్డు పనులకు శనివారం శ్రీకారం చుట్టారు. ఈ మేరకు పనులకు శంఖుస్థాపన చేశారు. మహాశివరాత్రి సందర్భంగా మండల ప్రజలకు కానుకగా ముఖ్యమంత్రి కెసిఆర్ నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. అనంతరం విశ్వేశ్వర స్వామి ని దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అదే విదంగా నాచారంలోని జయరామలింగేశ్వర స్వామిని, మండల కేంద్రంలో అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామిని దర్శించుకొని పూజలు జరిపారు. ఆయా దేవాలయాలలో ప్రధాన కమిటీ సభ్యులు యంయల్ఏకు శాలువాతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో బిఆర్‌యస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పొంగులేటి ప్రత్యేక పూజలు



*దమ్మపేట రూరల్ ,ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :*

మండలంలో స్వయంభూగా వెలసిన దుర్గామల్లేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం రాత్రి ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక పూజలు, స్వామి వారికి అభిషేకాలు నిర్వహించారు. ఆయన వెంట మాజీ డిసిసిబి ఛైర్మన్ మువ్వా విజయ్‌బాబు, జారె ఆదినారాయణ లు కలిసి పూజలు నిర్వహించారు. పొంగులేటి రాకను గమనించిన ఆయన అభిమానులు భారీగా దేవాలయానికి చేరుకొని స్వాగతం పలికారు. ఆలయకమిటీ ఛైర్మన్ రావు గంగాధర రావు ,కమిటీ సభ్యులు శాలువాతో పొంగులేటిని సత్కరించారు.

## శివాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



*దమ్మపేట, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త*

శివరాత్రి పర్వదినం సందర్భంగా అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరావు శనివారం స్వామివారిని దర్శించుకొని పూజా కార్యక్రమాలు జరిపారు. మండల పరిధిలోని ముష్టిబండ సమీప శ్రీ భువనసుందరి సమేత దుర్గా మల్లేశ్వర స్వామి దేవాలయంలో మెచ్చా నాగేశ్వరావు పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు. ఎమ్మెల్యేకు అర్చకులు, ఆలయ కమిటి సభ్యులు పూర్ణకుంభం మేళతాళాలతో స్వాగతం పలికారు.

# జనంతో పోటెత్తిన కోటిలింగాల జాతర



**కారేపల్లి, ప్రభాతవార్త, ఫిబ్రవరి 18**

మహాశివరాత్రి సందర్భంగా రెండు జిల్లాల్లో అతిపెద్ద జాతర అయిన కోటిలింగాల జాతర శనివారం ప్రారంభం కావటంతో భారీ సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. ఈ సందర్భంగా శివదర్శనంతోపాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏడు మండలాల నుండి భారీసంఖ్యలో ప్రజలు రావటంతో ఎండవేడిమి ప్రభావం తీవ్రంగా పడింది. ఆలయ పరిసరాలలో చేసిన మౌలిక వసతులు సరిపోక పోవడంతో భక్తులు ఇబ్బందులు పడ్డారు. శివరాత్రి రోజున పూర్వ సాంప్రదాయాలకు అనుగుణంగా ఈ ప్రాంతంలో ప్రజలు తమ పితృదేవతలకు ఆత్మశాంతికి మైల స్నానాలు ఆచరించారు. అదేవిదంగా ఇల్లందు నుండి వచ్చే రహదారి మార్గం బిటి నిర్మాణం పూర్తి కావడంతో వాహనాల రాకపోకుల సజావుగా సాగాయి. ఉదయం నుండి బారీ సంఖ్యలో ప్రజలు ఆలయానికి వచ్చి శివలింగాన్ని దర్శించుకుని తమ మొక్కుబడులను చెల్లించుకున్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నిర్వాహణ కమిటి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా స్నానాలకు ఏర్పాటుచేసిన పంపుల ద్వారా భక్తులకు సౌకర్యం సమకూర్చారు. అదేవిధంగా మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. కారేపల్లి సిఐ శ్రీనివాస్ ఎస్ఐ పి రామారావు పర్యవేక్షణలో బందోబస్తు ఏర్పాట్లను నిర్వహించారు. కమిటి నిర్వాహకులు అలెం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పేరుపల్లి నుండి కోటిలింగాలకు వచ్చే రహదారి మార్గం కిలోమీటరు బిటి నిర్మాణం చేపడితే మండల ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉంటుందన్నారు. మౌలిక వసతులు సమకూర్చినా అధిక సంఖ్యలో ఒకేసారి ప్రజలు రావడంతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయన్నారు. అన్ని శాఖల అధికారులతో మాట్లాడి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. 3 రోజుల పాటు నిర్విరామంగా జరిగే ఈ జాతరకు వందలాది మంది భక్తులు శివాలయాన్ని దర్శించుకుంటారు.

# శివరాత్రి పూజల్లో పాల్గొన్న ఎంఎల్ఏ రాములునాయక్

**కారేపల్లి, ప్రభాతవార్త, ఫిబ్రవరి 18**





మహాశివరాత్రి సందర్భంగా సింగరేణి మండలం గేటుకారేపల్లి శ్రీరామలింగేశ్వర ఆలయం, పోలంపల్లి పంచాయతీ కోటిలింగాల శివాలయాల్లో శనివారం వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. గేటుకారేపల్లి రామలింగేశ్వరస్వామి ఆలయంలో ఆలయపూజారి వి సురేందర్శర్మ, ఇఓ వెంకటాచార్యులు,పర్సా సనత్కుమార్ ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రత్యేకంగా శివుడికి అభిషేకాలు నిర్వహించి తీర్ధప్రసాదాలు అందజేసారు. పోలంపల్లి పంచాయతీలోగల కోటిలింగాల ఆలయాన్ని దర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ నిర్వహణ కమిటి సభ్యులు అలెం వెంకటేశ్వర్లు ఎంఎల్ఏకు స్వాగతం పలికారు. అనంతరం స్వయంభూగా వెలసిన శివలింగానికి ఎంఎల్ఏ ప్రత్యేక పూజలు చేసారు. జాతర పరిసరాలలో వైద్యసేవలందింస్తున్న వైద్య సిబ్బందిని అభినందించారు. మరిన్ని మౌలిక వసతులు కల్పించేలా తన వంతు కృషి చేస్తానని నిర్వహణ కమిటికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాలల్లో తోటకూరి పిచ్చయ్య, ఎంపిపి మాలోతు శకుంతల, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్, వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ దారావత్ మంగీలాల్, అజ్మీర వీరన్న, అడ్డగోడ



అయిలయ్య, అడపా పుల్లారావు, ఎంపిటిసి శివరాత్రి పార్వతి, సర్పంచ్లు ఈసం అరుణ, కల్పన, సక్రునాయక్, గుట్టకింద గుంపు ఉపసర్పంచ్ పాషా, హనుమ, డేగల ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

# పోటెత్తిన భక్తులతో అంతా శివనామస్మరణమే

**వైరా, ,ప్రభాతవార్త:**

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా వైరా మండలవ్యాప్తంగా శివాలయాల్లో ఉత్సవ శోభ సంతరించుకున్నాయి. మహాశివరాత్రిని భక్తులు పరమ పవిత్రంగా భావిస్తారు. శివరాత్రి శనివారం శని త్రయోదశి కూడా కలిసి రావడంతో



ప్రాధాన్యత ఏర్పడింది. మహాశివరాత్రి రోజున శివాలయాలను సందర్శించి శివుని సందర్శించ ుకుంటే పుణ్యమని, కోరిన కోర్కెలు తీరతాయని నమ్ముతారు. వైరా మండలం స్నానాల లక్ష్మీపురం శ్రీరామలింగేశ్వరస్వామి శివాలయంలో తెల్లవారుజామున రెండు గంటల నుండి పెద్ద ఎత్తున భక్తులు దర్శనం చేసుకునానరు. శివనామస్మరణతో వైరాలోని శివాలయంలో శివనామస్మరణతో మారుమ్రోగాయి. శనివారం ఉదయం నుండి శని గ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి శనీశ్వరుని తలుచుకునానరు. శనీశ్వరుడికి అష్టోత్తర పూజలు నిర్వహించి అనంతరం శివుని కొలవడం వలన సకల శుభాలు కలుగుతాయని, శని గ్రహ బాధలు తొలుగుతా యని భక్తుల ప్రగాఢ విశ్వాసం. మండలంలోని అన్ని శివాలయాల్లో ఉదయం 5 గంటల నుండి



11 గంటల వరకు అభిషేకాలు, బిల్వార్చన, అష్టోత్తర పూజ నిర్వహించారు. లక్ష్మీపురం రామలింగేశ్వరస్వామి దేవాలాయనికి వేలాది మంది భక్తులు పోటెతినత హరిహర మహాదేవ శంభోశంకరతో ఈశ్వరుని పూజలు నిర్వహించి ప్రత్యేకంగా తలుచుకున్నారు. శనివారం నుండి మూడు రోజులపాటు తిరరునాళ్ళు నిర్వహించ నున్నారు. మూడు రోజులపాటు జరిగే ఉతనసవాల్లో పెద్ద సంఖ్యలో భక్తులు హాజరవుతారని అంచనా వేసేందుకు తగిన విధంగా ఏర్పాటు చేశారు. మహాశివ దర్శనం త్వరితగతిన జరిగేందుకు వీలుగా ఉచిత దర్శనం, స్నాన ఘట్టాలు త్రాగునీరు పార్కింగ్లు క్యూలైన్ తదితర ఏర్పాట్లు చేశారు. సామాన్య భక్తుల నుంచి విఐపి భక్తుల వరకు ప్రశాంతంగా దర్శనం చేసుకునేలా అధికారులు ఏర్పాటు చేశారు. ప్రత్యేక దర్శనం క్యూలైన్ ఏర్పాటు చేశారు. చనిపోయిన బంధువులకు పిండ ప్రధానాలు చేసి పూజలు నిర్వహించారు. స్నాన ఘట్టాల వద్ద పెద్ద ఎత్తున భక్తులు తెల్లవారాజుమున స్నానం ఆచరిం చారు. వివిధ రకాల స్టాల్స్ ఏర్పాటు చేశారు. అర్ధరాత్రి



ఒంటిగంట వరకు లింగోద్భవ సమయంలో భక్తులకు అభిషేకాల్లో పాల్గొన్న అవకాశం కల్పించారు. శివాలయంకు విద్యుత్ దీపాలతో దీపాలంకరణ చేశారు. ఆలయాల్లో రంగులు విద్యుత్ కాంతులతో అలంకరించారు.

### లక్ష్మీపురం జాతరలో భక్తులకు అల్పాహారం

వైరా మండలం స్నానాల లక్ష్మీపురం జాతరలో వైరా లయన్స్క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత అల్పాహారం పులిహోరను భక్తులకు అందించారు. 25వ రోజు మచ్చా రామారావు, వరలక్ష్మి దంపతులు నిత్య అల్పాహారాన్ని అందించారు. అల్పాహార కార్యక్రమాన్ని మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, బానోతు విజయబాయి ప్రారంభించి భక్తులకు అల్పాహారం అందించారు.



ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ భక్తులకు సేవలు అందించడాన్ని ఎంతో అభభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, కోశాధికారి మిట్టపల్లి నాగేశ్వరరావు, మిట్టపల్లి నాగి, అబ్బూరి రమేష్, రాయల నారాయణరావు, వజినేపల్లి చక్రవరినత,




### గ్రామీణ వైద్యులను ప్రభుత్వం గుర్తించాలి

**కారేపల్లి, ప్రభాతవార్త, ఫిబ్రవరి 18**

గ్రామీణ ప్రాంతాలలో వైద్యసేవలందిస్తున్న గ్రామీణ వైద్యులను ప్రభుత్వం గుర్తించాలని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతారపు వెంకటాచారి కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఈనెల 26న ఖమ్మంలో జరిగే గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘ 22వ మహాసభకు భారీ సంఖ్యలో గ్రామీణ వైద్యులు తరలిరావాలని పిలుపునిచ్చారు. గతంలో 429 జీవో ప్రకారం పారామెడికల్ బోర్డు ద్వారా కొంతమంది గ్రామీణ వైద్యులకు శిక్షణ ఇచ్చారని అయితే బడ్జెట్ విడుదల చేయకపోవడంతో శిక్షణా కార్యక్రమాలు నిలిచిపోయాయన్నారు. 2014కు ముందు ముఖ్యమంత్రి కెసిఆర్ గ్రామీణ వైద్యులకు పూర్తిస్థాయి శిక్షణ ఇచ్చి గుర్తింపు ఇస్తామని హామీ ఇచ్చినా నేటివరకు అమలుచేయకపోవడం బాదాకరమన్నారు. ఈ మహాసభలకు మంత్రి పువ్వాడ అజయ్కుమార్తో పాటు ఎంపి నామా నాగేశ్వరరావు, తెరాస జిల్లా అధ్యక్షులు తాతా మధుసూధన్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మాలతి తదితరులు హాజరవుతున్నట్లు చెప్పారు.

### రామలింగేశ్వరస్వామికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**వైరా, ఫిబ్రవరి18,ప్రభాతవార్త:**



శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్, రాంబాయి దంపతులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాంప్రదాయం ప్రకారం ఎమ్మెల్యే దంపతులకు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. భక్తి భావంతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందని రాములునాయక్ అన్నారు. ఎంతో పురాతనమైన స్నానాల లక్ష్మీపురం రామలింగేశ్వరస్వామి దేవాలయం భక్తులకు కొంగుబంగారంగా విరాజిల్లుతుందని చెప్పారు. ఆలయ చైర్మన్ చింతనిప్పు రాంబాబు, ఈవో సూర్యదేవర శ్రీనివాసరావు, ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.

**భట్టీ ప్రత్యేక పూజలు**

స్నానాల లక్ష్మీపురం శ్రీరామలింగేశ్వరస్వామి దేవాలయంలో సీఎల్పీ నేత మల్లు భట్టీవిక్రమార్క దంపతులు పూజలు నిర్వహించారు. పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాందాస్నాయక్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, బానోతు చంద్రావతి దంపతులకు ఆలయ కమిటీ చైర్మన్ చింతనిప్పు రాంబాబు ఆలయ సభ్యులు ఘనస్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. మాజీ శాసనసభ్యులు బానోతు మదన్లాల్, మంజుల దంపతులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వరనయంలో ఘనంగా శాలువాతో సన్మానించారు. వీరితో పాటుగా బానోతు విజయబాయి, మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్, మిట్టపల్లి నాగి, కౌన్సిలర్ మాదినేని సునీత దుర్గాప్రసాద్ దంపతులు వైరా వార్త రిపోర్టర్ కొత్తా వెంకటేశ్వరరావు, శారద దంపతులు, జెడ్పిటిసి సభ్యులు నంబూరి కనకదుర్గ, కట్టా కృష్ణార్జున్రావు, పులి కృష్ణార్జున్రావు, నాగరాణి క్రియేషన్స్ మాదినేని నాగరాణి, లక్ష్మణరావు దంపతులు లయన్స్ కోశాధికారి మిట్టపల్లి నాగేశ్వరరావు దంపతులు, లయన్స్క్లబ్ అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, వజినేపల్లి చక్రవర్తి, శీలం వెంకటనర్సిరెడ్డి దంపతులు, గద్దె నీరజ, యడ్లపల్లి వీరయ్యచౌదరి దంపతులు, కౌన్సిలర్లు, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

### రామలింగేశ్వరస్వామి ఆలయంలో మదన్లాల్ పూజలు

స్నానాల లక్ష్మీపురం గ్రామంలో రామలింగేశ్వరస్వామి ఆలయంలో మాజీ శాసనసభ్యులు బానోతు మదన్లాల్, ఆయన సతీమణి మంజుల, కూతురు మనీషా లక్ష్మీతో కలిసి రామలింగేశ్వరస్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. అర్చకులు మదన్లాల్ కుటుంబ సభ్యులకు స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులతో కలిసి మదన్లాల్ కొద్దిసేపు కూర్చొని ముచ్చటించారు. నంది తీరాన జరుగుతున్న మహాశివరాత్రి జాతరను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ డైరెక్టర్ చుండూరి రవి, మాదినేని దుర్గాప్రసాద్, కొత్తా వెంకటేశ్వరరావు, మెదరమెట్ల శ్రీనివాసరావు, కిలారు కిరణ్, మేడూరి రామారావు, దొంతబోయిన గోపియాదవ్, వజినేపల్లి చక్రవర్తి, ఏనుగు హనుమంతరావు, యండ్రాతి గోపాలరావు, ఏలూరు నర్సింహారావు, కారుకొండ బోస్, వల్లెపు రాము తదితరులు పాల్గొన్నారు.

# శివనామ స్మరణతో మారుమ్రోగిన నీలాద్రి





**పెనుబల్లి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా నీలాద్రీశ్వరాలయంలో భక్తులతో కిటకిటలాడింది. హరహర మహదేవా శంభో శంకర అంటూ శివనామ స్మరణతో మారుమ్రోగింది. సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య దంపతులు ఆలయాన్ని సందర్శించి, శివయ్యకు అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. సత్తుపల్లి రూరల్ సీఐ హనూక్, సత్తుపల్లి సిఐ కరుణాకర్, ఎస్సై సూరజ్‌లు తమ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేసి, శాంతిభద్రతలకు ఎటువంటి ఆటంకం లేకుండా పర్యవేక్షించారు. ఆలయ కమిటీ చైర్మన్ పసుమర్తి వెంకటేశ్వరరావు, ఈఓ పాకాల వెంకట రమణ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ భక్తులకు అసౌకర్యం కలగకుండా చూసారు.

# ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

## ప్రత్యేక పూజల్లో పాల్గొన్న సండ్ర, పొంగులేటి, ఏసిపి

**కల్లూరు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**

మహాశివరాత్రి పర్వదిన వేడుకలను కల్లూరు మండలంలో శనివారం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. శివాలయాలన్నీ శివనామ స్మరణతో మారుమ్రోగగా, భక్తులతో కిటకిటలాడాయి. ఈ సందర్భంగా కల్లూరు మండలం పుల్లయ్య బంజర గ్రామంలో గల శివాలయంలో సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట



వీరయ్య, మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొంగులేటి మహేందర్‌రెడ్డిలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా సుప్రసిద్ధి కల్లూరు శ్రీ కాశ్మీర మహాదేవ క్షేత్రం (కల్లూరు అప్పయ్య స్వామి) దేవాలయంలో గంగ దేవుళ్ళ శివాలయంలో సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి



శ్రీనివాసరెడ్డి, పొంగులేటి మహేందర్‌రెడ్డిలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహాశివరాత్రి సందర్భంగా వచ్చిన భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సండ్ర ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెద్దబోయిన కృష్ణవేణి, ఆలయ ఈఓ శివలాల కృష్ణ, ఎంపిపి బీరవల్లి రఘు, జట్పీటిసి కట్టా అజయ్‌కుమార్, మండల రైతు సమన్వయ సమితి సభ్యులు లక్కినేని రఘు, కల్లూరు సొసైటీ చైర్మన్ బోబోలు లక్ష్మణరావు, కల్లూరు మండల యూత్ అధ్యక్షుడు పెడకంటి రామకృష్ణ, మాజీ సొసైటి చైర్మన్ మల్లేశ్వరరావు, పెద్దబోయిన నారాయణరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే కల్లూరులోని శివాలయంలో మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, డిసిసిబి మాజీ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, అనుచరులు పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

కల్లూరు ఏసిపి రామాంజనేయులు ప్రత్యేక పూజలు...

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కల్లూరు మండలం పుల్లయ్య బంజర గ్రామంలో గల శివాలయాలను కల్లూరు ఏసిపి రామాంజనేయులు దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏసిపి రామాంజనేయులుకు శాలువా కప్పి,



సత్కరించారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా సుప్రసిద్ద కల్లూరు శ్రీ కాశ్మీర మహాదేవ క్షేత్రం (కల్లూరు అప్పయ్యస్వామి) దేవాలయంలో ఏసిపి రామాంజనేయులు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శివలాల కృష్ణ, జాబిశెట్టి శ్రీనివాసరావు, స్థానిక ఎస్సై రఘు, ఆలయ ఈఓ ఎస్వీడి ప్రసాద్, పెద్దబోయిన నారాయణరావు, వాసిన్ని నారాయణరావు, కాకిత రామారావు, ఆలయ అర్చకులు సురేష్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో అంగరంగ వైభవంగా మహాశివరాత్రి వేడుకలు

**తల్లాడ, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**

తల్లాడ మండలంలో శనివారం మహాశివరాత్రి వేడుకలను అత్యంత భక్తి శ్రద్దలతో అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. మండల పరిధిలోని నూతనకల్లు గ్రామంలోని శ్రీ కమలేశ్వరస్వామి ఆలయంలో గ్రామ సర్పంచ్ తూము శ్రీనివాసరావు, కృష్ణవేణి దంపతులు, కళ్యాణపు పెద్ద శ్రీనివాసరావు, శ్రీదేవి దంపతులు పీటలపై కూర్చొని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య పాల్గొని మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.



తొలుత ఆలయంలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం తూము శ్రీనివాసరావు దంపతులు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య దంపతులు శాలువాలు, పూలమాలలతో సన్మానించి



సత్కరించారు. అనంతరం స్వామివారి కళ్యాణాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, తల్లాడ సొసైటి చైర్మన్ రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు, వైరా మార్కెట్ డైరెక్టర్ నాయుడు శ్రీనివాసరావు, శెట్టిపల్లి లక్ష్మణరావు, కళ్యాణపు శ్రీనివాసరావు, కళ్యాణపు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## శంభో.. శివశంభో..

### -శివనామస్మరణతో మారుమోగిన కురవి

**కురవి,ఫిబ్రవరి18,ప్రభాతవార్త:**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ భద్రకాళిసమేతవీరభద్రస్వామి ఆలయంతోపాటు మండలంలోని పలు శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. శివరాత్రి సందర్భంగా స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు అధికసంఖ్యలో పాల్గొని శంభో.. శివశంభో.., ఓం నమశివాయ నామస్మరణతో ఆలయ ప్రాంగాణమంతా మారుమోగింది. ఆలయంలో అర్చకులు గణపతిపూజ, రుద్రాభిషేకం, దూపదీప నైవేద్యం అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. స్వామివారి, అమ్మవారి ఉత్సవమూర్తులను గ్రామంలోని పురవీదుల గుండా భక్తుల కోలాటాల మద్య ఎదుర్కొలు కార్యక్రమాన్ని నిర్వహించి ఊరేగింపుగా కళ్యాణమండపానికి తీసుకెళ్లారు.

**-స్వామివారిని దర్శించుకున్న ప్రముఖులు...**

మహాశివరాత్రి సందర్భంగా భద్రకాళిసమేత వీరభద్రున్ని ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యానాయక్, ఎంపి మాలోతు కవిత, రాష్ట్ర శ్రీశిశుసంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్, జిల్లా కలెక్టర్ కె.శశాంక, ఎస్పి శరత్‌చంద్రపవార్, కాంగ్రెస్‌నియోజకవర్గ నాయకులు జాటోతు రాంచంద్రునాయక్, మాలోతు నెహ్రూనాయక్, సర్పంచ్ నూతక్కి పద్మానర్సింహరావు పాల్గొన్నారు.

## బాలపేటలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎంపిపి



**తల్లాడ, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**

తల్లాడ మండల ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు బాలపేట గ్రామంలో శనివారం జరిగిన వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఎస్డీఎఫ్ నిధుల నుండి పక్కా రోడ్ల నిర్మాణం కొరకు ఆర్అండ్‌బి రోడ్ నుండి తాటి వెంకటేశ్వరరావు ఇంటి వరకు 122 మీటర్ల దూరంలో సుమారు ఐదు లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు కొరకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోసూరి వెంకట శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ పూర్ణకంటి వెంకటేశ్వరరావు, సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు, బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు దొడ్డా చిన్న శ్రీనివాసరావు, గ్రామశాఖ అధ్యక్షులు గజ్జెల మోహన్‌రావు, రైతు సమన్వయ సమితి గ్రామ అధ్యక్షులు పులి కృష్ణయ్య, మండల సభ్యులు శ్రీనివాసరావు మాజీ వార్డు మెంబర్ గొడ్ల వెంకటేశ్వర్లు, నంద్యాల పుల్లయ్య, చిట్టెం నరసింహారావు, వెంకటేశ్వర్లు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## తపాలశాఖ మహాసమ్మేళనం



**మహబూబాబాద్ రూరల్,ఫిబ్రవరి18,ప్రభాతవార్త:**

తపాలాశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 20నుండి 24వరకు పొదుపుఖాతాల సమ్మేళనం నిర్వహించడం జరుగుతుందని తపాలాశాఖ అసిస్టెంట్ పోస్టల్ సూపరింటెండెంట్ ఎల్.సైదానాయక్ అన్నారు. శనివారం జిల్లాకేంద్రంలోని తపాలశాఖ కార్యాయలంలో పొదుపుకు సంబందించిన పత్రాలను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పొదుపుఖాతాల సమ్మేళనంలో మహబూబాబాద్ సబ్‌డివిజన్ పరిధిలో 5వేల పొదుపుఖాతాలు తెరువాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. పోస్టల్‌బ్యాంకు ఖాతా ద్వారా ఇంటర్‌నెట్ బ్యాంకింగ్, మోబైల్ బ్యాంకింగ్ సదుపాయాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పెండ్ర రాంచందర్, తపాలాశాఖ అధికారులు కోట సుధాకర్, బట్వాడ సిబ్బంది ఉన్నారు.

## నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**మరిపెడ,ఫిబ్రవరి18,ప్రభాతవార్త:**

మున్సిపాలిటీ కేంద్రంలో టియుఎఫ్‌డిసి నిధులతో నిర్మిస్తున్న అంతర్గత సిసిరోడ్లను నాణ్యతతో నిర్మించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు అన్నారు. శనివారం 5వ వార్డులో నిర్మిస్తున్న అంతర్గత సీసీ రోడ్లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే రెడ్యానాయక్ సహకారంతో మున్సిపాలిటీలో సీసీరోడ్లు, డ్రైనేజీ కాలువలు, సెంట్రల్‌లైటింగ్ పనులు చేయడానికి కృషిచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకన్న,వస్రాం, పిహెచ్‌సి వైద్యాధికారి రవి, చందు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటి అభివృద్ధికి కృషిచేస్తాం

**డోర్నకల్,ఫిబ్రవరి18,ప్రభాతవార్త:**

గత మున్సిపల్ ఎన్నికల్లో మాపై నమ్మకంతో ప్రజలు గెలిపించడం జరిగిందని వారి నమ్మకాన్ని వమ్ముచేయకుండా దశలవారిగా మున్సిపాలిటి పరిధిలో అభివృద్ధి పనులు చేస్తామని చైర్మన్ వాంకుడోతు వీరన్న అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డులో వార్డు కౌన్సిలర్ కాల మౌనికజైన్‌తో కలసి ఆ ప్రాంతాన్ని పరిశీలించారు.



# ఘనంగా శ్రీకాంతానాయకేశ్వరీ సహిత శ్రీవైద్యనాధస్వామి కళ్యాణోత్సవం

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:* మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని నేలకొండపల్లి గ్రామం నందు గల శ్రీవైద్యనాధస్వామి దేవాలయం నందు మహాశివరాత్రి పర్వదినోత్సవ వేడుకలు శనివారం అత్యంత ఘనంగా కన్నుల పండుగగా జరిగాయి. ఈ సందర్భంగా ఆదేవాలయం నందు శ్రీకాంతానాయకేశ్వరీ సమేత శ్రీవైద్యనాధస్వామి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.





ఉదయం నుంచి భక్తులు దేవాలయంను సందర్శించి అత్యంత భక్తి, శ్రద్ధలతో పూజలు చేసారు. చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో తరలి వచ్చి పరమేశ్వరుడుని దర్శించుకున్నారు. శ్రీవైద్యనాధస్వామి దేవాలయం ప్రక్కన గల కత్తువవాగులో భక్తులు మైల స్నానాలు పూర్తి చేసుకున్నారు. అలాగే, శ్రీవైద్యనాధస్వామి దేవాలయంను భక్తులు సందర్శించి తమ మొక్కులు తీర్చుకున్నారు. ఓం నమశివాయ, హరహర మహదేవ, శివోహం అంటూ భక్తులు చేసిన శివనామ స్మరణతో దేవాలయ పరిసరాలు మారు మ్రోగాయి. స్వామి వారి కళ్యాణోత్సవంను ఆదేవాలయం ధర్మకర్త ఉన్నం వెంకయ్య ఆధ్వర్యంలో అర్చకులు పురాణం దివాకర్, పురోహితులు జక్కేపలి పాపయ్యశాస్త్రీ జరిపించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ 106ఏ రీజియన్ పరిధిలోని అన్ని క్లబ్‌ల ఇంఛార్జ్ దోసపాటి రామకృష్ణ దంపతులు ఆధ్వర్యంలో 3వేల మంది భక్తులకు పరమాన్నం, పులిహర, పానకం పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అంతర్జాతీయ జాయింట్ సెక్రటరీ, స్దానిక వర్తక సంఘం అధ్యక్షుడు రేగూరి హనుమంతరావు, కొరట్లగూడెం ఎంపిటిసి మెంబర్ రేగూరి వాసవి, రీజియన్ చైర్మన్ దోసపాటి చంద్రశేఖర్, నేలకొండపలి ఎంపిటిసి మెంబర్ దోసపాటి కల్పన, రీజియన్ కార్యదర్శి కొత్తా రాణి, జోన్ చైర్మన్స్ షరాబు పవన్, కొత్తా కరుణ, తెల్లాకుల జయశ్రీ తదితరులు పాల్గొన్నారు. అలాగే, భక్తరామదాసు యూత్ ఆధ్వర్యంలో భక్తులకు పులిహార, మంచినీరు పంపిణీ చేసారు. భక్తరామదాసు సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో భక్తులకు మంచినీరు పంపిణీ అందచేసారు. అంతేకాక, రియల్ ఎస్టేట్ వారి ఆధ్వర్యంలో భక్తులకు చక్కెర పొంగలి, పులిహర పంపిణీ చేసారు. అలాగే, నేలకొండపల్లి గ్రామంలోని శ్రీభీమేశ్వరస్వామి దేవాలయం, శ్రీఉత్తరేశ్వరస్వామి దేవాలయం నందు కూడా మహాశివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామంలోని వివిద శైవ, వైష్ణవ దేవాలయాలు భక్తులతో కిక్కిరిసి పోయాయి.

# మల్లికార్జునస్వామి వారి జాతర ప్రారంభం

**-శివాలయంలో ప్రత్యేక పూజలు-మల్లాపురంలో మల్లికార్జునస్వామి దర్శనం- ఎమ్మెల్యే భట్టి , జడ్పీ చైర్మన్ లింగాల పూజలు**

*ముదిగొండ, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :* మహాశివరాత్రి పురస్కరించుకొని వల్లాపురం గ్రామంలోని కొలువై ఉన్నటువంటి మల్లికార్జునస్వామిని శనివారం మధిర ఎమ్మెల్యే సీఎల్పీ నేత భట్టి విక్రమార్క దంపతులు, జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు దంపతలు దర్శించుకున్నారు. వీరికి ఆలయ ప్రధాన అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలిగించవద్దని భక్తులకు కావాల్సిన అన్ని సౌకార్యలు ముఖ్యంగా త్రాగునీరు ఉండాలని జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు ఈవోకి సూచనలు చేశారు. ఈ సందర్భంగా



ఎమ్మెల్యే భట్టి విక్రమార్క మాట్లాడుతూ.... వల్లపురం మల్లికార్జున స్వామిని దర్శనార్ధం చుట్టపక్కల భక్తులు అదిక సంఖ్యలో వస్తున్నందున భక్తులకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ఆలయ కమిటీ దగ్గరుండి చూసుకోవాలని తెలిపారు.

**- దుమ్ముతో భక్తులకు ఇబ్బందులు.....**



వల్లాపురం మల్లికార్జున స్వామిని దర్శించుకోవడం కోసం చుట్టుపక్కల గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో వస్తున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని రోడ్డుపై ఆలయ కమిటీ దుమ్ము లేవకుండా కనీస చర్యలు చేపట్టకపోవడంపై భక్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

# కామేపల్లిలో వైభవంగా మహాశివరాత్రి వేడుకలు

## భక్తులతో కిటకిటలాడిన శైవక్షేత్రాలు

*కామేపల్లి, ప్రభాతవార్త:* పరమశివుడు లింగోద్భవ స్వరూపుడై అవతరించిన శుభరాత్రి అయిన మహాశివరాత్రి పర్వదిన వేడుకలను కామేపల్లిలో వైభవంగా శనివారం నిర్వహించారు. వేడుకలను పురస్కరించుకుని స్థానిక చారిత్రాత్మక శివాలయంలో అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.





వేదపండితులు, భక్తులు, గ్రామస్తులు వేడుకలను సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. శివపార్వతుల కల్యాణోత్సవాన్ని కూడా కన్నులపండువగా నిర్వహించటం జరిగింది. మహిళలు, భక్తులు, గ్రామస్తులు భారీగా తరలివచ్చి కళ్యాణోత్సవాన్ని తిలకించారు. భక్తులతో శివాలయం కిటకిటలాడింది. రుద్రాభిషేకాలను శాస్రోక్తంగా నిర్వహించారు. శివయ్య దర్శనం కోసం ఆలయం ముందు భక్తులు భారీగా క్యూ కట్టారు. పిల్లలు, మహిళలు, వృధ్ధులుసైతం భక్తిభావంతో పరమశివుని దర్శించుకుని పూజలు నిర్వహించారు. మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని ఆలయానికి వచ్చిన భక్తుల కోసం ఆలయ కమిటి మంచినీరు తదితర ఏర్పాట్లు చేసింది. తెల్లవారుఝాము నుండే ఆలయాల్లో అభిషేకాలు, పూజలు ప్రారంభమయ్యాయి. ఉదయం నుండి భక్తుల రాక పెరగటంతో ఆలయ ప్రాంగణం సందడిగా మారింది. రా త్రివేళ మహిళలు ఉపవాస, జాగరణలు చేసారు. గత ఏడాది కంటే ఈ ఏడాది వేడుకలను రెట్టింపు దశలో నిర్వహించారు. కోలాహలంగా పండుగ వాతావరణంలో నిర్వహించిన ఈ వేడుకల్లో అవధూతేంద్ర భక్తమండలి కన్వీనర్ గొట్టిపర్తి శివాజీ, అయ్యదేవర రాంబాబు, వేద పండితులు బలగం భార్గవ శర్మ, అవధాని రామకృష్ణా నరసింహా శర్మ, సాయి బుజ్జయ్య, నాగభూషణం, భక్తమండలికి చెందిన నాగుబండి హన్మంతరావు, కోటగిరి రాము, మహంకాళి రామనర్సింహం, మహంకాళి వినయ్, సాయి, గొట్టిపర్తి రఘు, వనం సూర్య ప్రకాష్, బైరోజు శ్రీనివాసాచారి,



పెరుగు సైదులు, పేరసాని సందీప్, పోలోజు పూర్ణచారి, అజ్మీరా రాజు, బండి శ్రీను, గాదె సత్యనారాయణ, సత యవాణి, విజయలక్ష్మీ, రమణ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మండల పరిధిలోని ఊటుకూరు, పండితాపురం శివాలయాల్లో కూడా శివరాత్రి వేడుకలను ఆలయ కమిటిలు భక్తులు, గ్రామస్తుల భాగస్వామ్యంతో ఘనంగా నిర్వహించారు.




# శివ భక్తులతో కిక్కిరిసిన వీర కాశీపట్నం

*తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :*



శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఉన్న శివాలయాల్లో శివనామ స్వరంతో భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. తెల్లవారుజాము నుండి భక్తులు శివాలయాలకు క్యూ కట్టారు. మండల పరిధజలోని పిండిప్రోలు సమీపంలో ఉన్న వీర కాశిపట్నం బీరోలు , సుబ్లేడు, పాతర్లపాడు, కాకరవాయి తదితర గ్రామాల్లో శివాలయాల్లో భక్తులు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వీర కాశీపట్నం ఆలయ నిర్మాణ ప్రదాత ప్రదాన అర్చకులు ధర్మకర్తపూజారి మడికంటి వీరభద్రస్వామి, సుగుణమ్మ గురుస్వామి మడికంటి శంకర్‌నాగమణి మాట్లాడుతూ... సంస్థ లోకాలకు కారణజన్ములైన శివపార్వతులను దర్శించుకున్న వారికి కష్టాలు దరి చేరవన్నారు. వేకువ జాము నుండే స్వామి వారికి పంచాభిషేకాలతో అర్చన కార్యక్రమం అలంకరించిన మండపాలలో శివపార్వతులు కల్యాణం లింగోద్దారణ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వీరకాశీ పట్టణానికి చుట్టు పక్కల ప్రాంతాల ప్రజలతో పాటు ఇతర జిల్లాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై శివపార్వతులు కళ్యాణాన్ని తిలకించారు. 2గ్రామాల దంపతులు పిటల మీద కూర్చొని కళ్యాణాన్ని వేదమంత్రాలు మంగళవాయిద్యాలు మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల భక్తులతో పాటు వరంగల్, మహాబూబాబాద్, సూర్యపేట, కమ్మం జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వైఎస్సార్ విగ్రహం ఏర్పాటుకు శంఖుస్దాపన



*నేలకొండపల్లి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:* అనంతనగర్ గ్రామం నందు వైఎస్సార్ నూతన విగ్రహం ఏర్పాటుకు గాను శనివారం వైఎస్సార్‌టిపి రాష్ట్ర ప్రచార కమిటీ అధ్యక్షుడు, వైఎస్సార్ విగ్రహల కమిటీ కోఆర్డినేటర్ నీలం రమేష్ శంఖుస్దాపన చేసారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌టిపి పాలేరు నియోజకవర్గం అధికార ప్రతినిధి పసుపులేటి సైదులు, నేలకొండపల్లి మండల కమిటీ అధ్యక్షుడు గుగులోత్ రూప్లానాయక్, మహిళా కమిటీ అధ్యక్షురాలు గొడవర్తి స్వరూపారాణి, మండల వైఎస్సార్‌టిపి నాయకులు బోయిన ఉపేందర్, సూరేపల్లి శ్రీను, గుగులోత్ నాగేశ్వరరావు, లావూరి కోటేశ్వరరావు, జిడుగు గోపి, పాకనాటి రామిరెడ్డి, పాకనాటి సుశీల, బొడ్డు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రసాద్ కుటుంబానికి ఆర్ధిక సహాయం



*ముదిగొండ, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :* గంధసిరి గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన వల్లంకొండ ప్రసాద్‌ను శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రసాద్ కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి ఆర్ధిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రచార కమిటీ సభ్యులు శ్రీనివాస్‌గౌడ్, అధ్యక్షుడు వెంకటరెడ్డి, సాంబయ్య, పాపులు కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మలింగేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా శివరాత్రి వేడుకలు

**- భారీగా తరలివచ్చిన భక్తజనం**
**- స్వామివారిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ దంపతులు**
**- ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు**




పాల్వంచ, ఫిబ్రవరి 18 - ప్రభాతవార్త:

తెలగాణ రాష్ట్రంలోనే సూర్యకిరణాలు శవలింగంపై పడే ఏకైక శివాలయంగా పాల్వంచ గోవర్ధనగిరి కాలనీ చింతల మఠం చెరువుకట్టపై





ఉన్న కాకతీయుల కాలంనాటి శ్రీ ఆత్మలింగేశ్వర స్వామి దేవాలయంలో శనివారం శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు జరిగాయి. ఆలయ ధర్మకర్త మచ్చా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. స్వస్తిశ్రీ చాంద్రమానేన నామ శ్రీ శుభకృత్ నామ సంవత్సర మాఘ బహుళ త్రయోదశి శనివారం మహాశివరాత్రి సందర్భంగా శ్రీ ఆత్మలింగేశ్వర స్వామి దేవాలకంలో స్వామివారికి ఏకవింశతి ద్రవ్యసహిత సుగంధ ద్రవ్యాభిషేకం, పాశుపత రుద్రహోమం, శివలీలా కల్యాణం జరిగాయి. స్వామివారికి పంచామృక దీక్షగా విశేష పూజాభిషేక, హోమ, లీలా కల్యాణమహోత్సవం భక్తుల సహాయసహకారాలతో చేయడానికి సంకల్పించామని అన్నారు. పరమశివుడు లింగాకారంగా మాఘబహుళ చతుర్ధశినాడు ఉద్భవించినాడని పురాణాలు చెప్తున్నాయని, అందుకే మనం ప్రతీ సంవత్సరం మాఘబహుళ చతుర్దశిని మహాశివరాత్రి అంటే శివుని జయంతి అని అర్ధం అని, శివరాత్రి రోజు అర్ధరాత్రి సమయంలో శివమహానుభావుడు అవిర్భవించినాడని, శివ, ఆవిర్భావకాలాన్ని లింగోద్భవకాలం అని అర్చకులు చెప్పారు. ఇందులో భాగంగా ఈ నెల 15వ తేదీ నుంచి ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరుగుతాయన్నాయని, గోపూజ, గోసహిత ఆలయ ప్రదక్షిణ, గణపతి పూజ, పుణ్యాహవచనం, అఖండ దీపారాధన, మండపారాధన, లఘున్యా సపూర్వక రుద్రాభిషేకం, అంకురార్పణ, విష్ణుస మస్రనామ స్తోత్రపారాయణ, నీరాజన మంత్ర పుష్పాదులు, తీర్ధప్రసాదవినియోగం, 16వ తేదీన ఉదయం గోపూజ, గణపతి పూజ, ఏక వార రుద్రాభిషేకం, లక్ష్మీగణపతి హోమం, లింగాష్టక పారాయణం, శివఅష్టోత్తర పూజ, నీరాజన మంత్రపుష్పములు, తీర్ధప్రసాద వినియోగం ఉంటుందన్నారు. 17వ తేదీన శుక్రవారం ఉదయం గోపూజ, గణపతి పూజ, ఏకవార రుద్రాభిషేకం, మహాలక్ష్మీ హోమం, శివసంకల్ప పారాయణ, రుద్రపాశుపత హోమం, నీరాజన మంత్రపుష్పాదులు, తీర్ధప్రసాద వినియోగం తదితర పూజలు జరిగాయి. మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక గణపతిపూజ, పంచామృత ఫలరసములతో ఆత్మలింగేశ్వరస్వామి, వార్కి ఏకవార రుద్రాభిషేకం, సామూహిక రుద్రాభిషేకం, నవగ్రహ హోమం నిర్వహించారు. రాత్రి ముత్యాల తలంబ్రాలతో శివలీలా కల్యాణ మహోత్సవం జరిపించారు. రాత్రి 12 గంటలకు లింగోద్భవ కాలంలో జరిగే అభిషేకాల్లో పాల్గొనే భక్తులకు గోత్రనామములు ముందుగా నమోదు చేయించుకోవాలని, శివరాత్రి రోజున ప్రాత:కాల అభిషేకం, శివీలాల కల్యాణంలో కూర్చునే దంపతులు తమతమ వివరాలను ముందుగా ఆలయం వద్ద నమోదు చేసుకోవాలని, ఈ మహాశివరాత్రి ఉత్సవములకు, అన్నప్రసాద కార్యక్రమాలు నిర్వహించారు.



**- స్వామివారిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ దంపతులు**

మహాశివరాత్రి సందర్భంగా జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ దంపతులు పాల్వంచలో చింతలచెరువు కట్టపై ఉన్న శ్రీ ఆత్మలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు కలెక్టర్ దంపతులకు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతంపలికారు. శాలువ కప్పి సత్కరించారు. ప్రత్యేక గోత్రనామార్చనలు చేసి ఆశీర్వచనం చేశారు. తీర్ధప్రసాదాలు అందించారు. అనంతరం జరిగిన స్వామివారి కల్యాణ క్రతువును వారు తిలకించారు.

# భక్తులతో కిటకిటలాడిన శైవక్షేత్రాలు

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**

మహాశివరాత్రి సందర్భంగా శనివారం మండల వ్యాప్తంగా ఉన్నటువంటి శైవక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. మోతెపట్టీనగర్ గ్రామపంచాయతీ పరిధిలోని మోతెగడ్డ వీరభద్రుని దర్శించుకునేందుకు తెల్లవారుజాము నుండే భక్తులు బారులు తీరారు. ఆలయంలో తెల్లవారుజాము నుండి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అటు ఆలయ అధికారులు .. ఇటు గ్రామపంచాయతీ భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా సకల ఏర్పాట్లు చేశారు. మోతే గ్రామ శివారు నందు ఘాట్ వద్ద భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. మహిళలు పెద్ద ఎత్తున మొక్కులను చెల్లించుకున్నారు. ముఖ్యంగా సంతానం లేని



మహిళ భక్తులు గుడి చుట్టూ పానాసారాలు పడ్డారు. ఎస్సై సంతోష్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు. నాటు పడవలపై వెళ్లి భక్తులు వీరభద్ర స్వామి వారిని దర్శించుకున్నారు. మండల కేంద్రంలోని శివాలయంలో అంగరంగ వైభవంగా మహాశివరాత్రి ఉత్సవాలు నిర్వహించారు. నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామంలోని



శివాలయంలో తెల్లవారు జాము నుండి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. రాత్రికి శివ కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఆంధ్రాలో ఉన్నటువంటి రాయిగూడెంకు మండలం నుండి నాగినేనిప్రోలు రెడ్డిపాలెం, సారపాక, మొరంపల్లి బంజరా బూర్గంపహాడ్ నుండి భక్తులు తరిలి వెళ్లి శివపార్వతులను దర్శించుకున్నారు.



## భద్రాచల రామయ్యకు బంగారు ఆభరణం వితరణ

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారికి కోయంబత్తూరు వాస్తవ్యులు బాలాజీ మనిగంధన్ స్వామి 60 గ్రాముల బరువు కలిగిన రూ.3,69,600ల విలువ గల బంగారు హారాన్ని దేవస్థాన అధికారులు అందించారు. శనివారం శ్రీస్వామి వారి దర్శనార్ధమై విచ్చేసిన ఈయన దర్శనానంతరం ఈ బంగారు హారాన్ని అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థాన అర్చకులు మాట్లాడుతూ .. ఈ హారాన్ని శ్రీస్వామి వారికి ప్రత్యేక కైంకర్యాలలో ధరింపజేస్తామని అన్నారు. అనంతరం విరాళం సమర్పించిన దంపతులకు వేదపండితులు దేవస్థాన ప్రాంగణంలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేశారు.

## వ్యవసాయ కార్మిక సంఘం అఖిల భారత కౌన్సిల్ సభ్యుడిగా మచ్చా వెంకటేశ్వర్లు

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :



ఫిబ్రవరి 15వ తేదీ నుండి 18వ తేదీ వరకు మూడు రోజులుగా పశ్చిమబెంగాల్, కలకత్తా నగరంలోని హౌరాలో జరిగిన అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ఆలిండియా మహాసభలో అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం కౌన్సిల్ సభ్యుడిగా భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు మచ్చా వెంకటేశ్వర్లును ఎన్నుకున్నారు. ఈ ఎన్నిక పట్ల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గడ్డం స్వామి హర్షం వ్యక్తం చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం భద్రాద్రికొత్తగూడెం జిల్లా అద్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్న మచ్చా వెంకటేశ్వర్లును అఖిల భారత స్థాయి కమిటీలో ఎన్నిక కావడం అబినందనీయమన్నారు. జిల్లాలో వ్యవసాయ కార్మిక సమస్యలు కూలీ, భూమి, ఉపాధి, పోడు మొదలగు సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు రూపకల్పన చేయడంలో ముందు ఉంటూ కార్మిక ఉద్యమాన్ని ముందుకు తీసుకుఓతున్న చ్చా వెంకటేశ్వర్లును వ్యవసాయ కార్మిక సంఘం అఖిలభారత కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నిక కావడం జిల్లా ఉద్యమానికే గర్వకారణమని అన్నారు.

## మోతెగడ్డ వీరభద్రస్వామిని దర్శించుకున్న తానా మాజీ అధ్యక్షుడు తాళ్ళూరి జయశేఖర్

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

శివరాత్రి పర్వదినం సందర్భంగా మోతెగడ్డ వీరభద్రస్వామి వారిని మాజీ తానా అధ్యక్షుడు తాళ్ళూరి జయశేఖర్, నీలిమ దంపతులు దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అధికారులు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. అనంతరం జయశేఖర్ స్వామివారిని దర్శించుకుని అభిషేకాలు చేయించారు. మోతే గ్రామంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి తాళ్ళూరి జయభారతీదేవీ జ్ఞాపకార్థం తాళ్ళూరి పంచాక్షరయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.20వేలు వితరణ చేశారు. మోతె గ్రామంలో ఏర్పాటుచేసిన అన్నదాన శిభిరాన్ని జయశేఖర్, నీలిమ ప్రారంభించారు. ఆయన వెంట జడ్పీటీసీ సభ్యురాలు కామిరెడ్డి శ్రీలత, సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ సభ్యులు వల్లూరిపల్లి వంశీకృష్ణ, పాల్గొన్నారు.